


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 25 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 48 పేజీలు : 4 వెల : రూ


### వైద్య, ఆరోగ్యశాఖలో భారీ రిక్రూట్‌మెంట్‌కు

# సీఎం జగన్ గ్రీన్‌సిగ్నల్



తాడేపల్లి: వైద్య, ఆరోగ్యశాఖలో భారీ రిక్రూట్‌మెంట్‌కు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు 14,200 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉండకూడదనే ఉద్దేశంతో వైద్య, ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్ చేపట్టాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అక్టోబరు 1 నుంచి ప్రక్రియ మొదలుపెట్టి నవంబరు 15 నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కోవిడ్?19 నివారణ, నియంత్రణ, వ్యాక్సినేషన్‌తో పాటు వైద్య, ఆరోగ్యశాఖపై తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శుక్రవారం సమీక్ష చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకూ వివిధ స్థాయిల్లో ప్రస్తుతం ఉన్న సిబ్బంది, కావాల్సిన సిబ్బందిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రమాణాలు, ప్రస్తుతం ఉన్న అవసరాలు తదితర వివరాలను కూడా సీఎం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్యులు, సిబ్బంది కొరత ఉండకూడదు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఆస్పత్రులను నిర్మిస్తున్నాం, తీరా అక్కడ చూస్తే.. సిబ్బంది లేక రోగులకు సేవలు అందని పరిస్థితి. సంవత్సరాల తరబడి ఇలాంటి సమస్యలే మనం నిత్యం చూస్తున్నాం. ఇకపై దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. వైద్యం కోసం భారీగా ఖర్చులు చేయాల్సిన పరిస్థితి పోవాలి. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందాలి. ఈ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని' అధికారులకు సీఎం జగన్ నిర్దేశం చేశారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తోపాటు అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు సరిపడా సిబ్బందితో సమర్థవంతంగా నడపాలి. ఒక డాక్టరు సెలవులో వెళ్తే ఆ స్థానంలో మరో డాక్టరు విధులు నిర్వహించేలా.. తగిన సంఖ్యలో వైద్యులను నియమించండి. డాక్టరు సెలవు పెడితే.. రోగులకు వైద్యం అందని పరిస్థితి కానీ, తోటి డాక్టర్లపై భారం పడే పరిస్థితి కానీ ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో భారీ రిక్రూట్‌మెంట్‌కు సీఎం జగన్ ఆమోదం తెలిపారు. పీహెచ్‌సీల నుంచి బోధనాసుపత్రుల వరకూ దాదాపు 14,200కు పైగా పోస్టుల భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్ తెలిపారు. ఈ ప్రక్రియను అక్టోబర్ 1న మొదలు పెట్టి నవంబర్ 15 నాటికి కార్యాచరణ పూర్తిచేసేలా ఉండాలన్నారు. కోవిడ్–19 నివారణ, నియంత్రణ, వ్యాక్సినేషన్‌పై సీఎంకు వివరాలందించిన అధికారులుఏపీలో యాక్టివ్ కేసులు – 13,749 ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు – 2787కోవిడ్ కేర్ సెంటర్లలో చికిత్స పొందుతున్నావారు – 562రికవరీ రేటు 98.60 శాతంపాజిటివిటీ రేటు 2.12 శాతం3 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు ఉన్న జిల్లాలు – 10
3 నుంచి 5 శాతం లోపు పాజిటివిటీ ఉన్న జిల్లాలు – 2ఐదు శాతం కంటే ఎక్కువ పాజిటివిటీ ఉన్న జిల్లా – 1రాష్ట్ర వ్యాప్తంగా జీరో కేసులు నమోదైన సచివాలయాలు – 10,921నెట్ వర్క్ ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్న బెడ్స్ – 91.33 శాతంప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్న బెడ్స్ – 72.64 శాతంథర్డ్ వేవ్ పై సన్నద్ధతఅందుబాటులో ఉన్న డీటైప్ సిలెండర్లు – 27,311మొత్తం అందుబాటులో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ – 20,964ఇంకా రావాల్సినవి – 2493128 ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పైప్‌లైన్ వర్క్ పూర్తిఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్లు 143 చోట్ల ఏర్పాటు అక్టోబరు 10 నాటికి అందుబాటులోకి రానున్న మొత్తం ప్లాంట్లు వ్యాక్సినేషన్ఇప్పటివరకు వ్యాక్సినేషన్ చేయించుకున్నవారి సంఖ్య – 2,61,56,928సింగిల్ డోసు వ్యాక్సినేషన్ పూర్తయినవారు – 1,34,96,579రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తిచేసుకున్నవారు – 1,26,60,349వ్యాక్సినేషన్ కోసం ఉపయోగించిన మొత్తం డోసులు – 3,88,17,277కోవిడ్ నిబంధనలు, వ్యాక్సినేషన్‌పై అధికారులకు సీఎం ఆదేశం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాల్లో వ్యాకినేషన్ కార్యక్రమంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించండి

# ఉగ్రవాదంపై చర్చ..

### పాక్ పాత్రను స్వయంగా ప్రస్తావించిన కమల



వాషింగ్టన్ (అమెరికా): అమెరికా పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీతో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఉగ్రవాదంలో పాకిస్థాన్ పాత్ర గురించి చర్చించారు.వైట్ హౌస్ లో జరిగిన సమావేశంలో ఇండో–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. పాకిస్థాన్‌లో పలు ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయని, ఈ విషయంలో ఇస్లామాబాద్ పై చర్యలు తీసుకోవాలని కమలాహారిస్ కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల ప్రభావం అమెరికా, భారతదేశాలపై పడకుండా చర్యలు తీసుకోవాలని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కోరారని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దశాబ్దాలుగా భారతదేశం ఉగ్రవాద బాధిత దేశంగా ఉందని, ఉగ్రవాద గ్రూపులకు పాక్ మద్ధతును నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కమలాహారిస్ ప్రధానమంత్రి మోదీతో వ్యాఖ్యానించారు. అమెరికా, భారతదేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం రెండు దేశాల బాధ్యత అని కమలాహారిస్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అఫ్ఘనిస్థాన్, ఇండో–పసిఫిక్ వంటి ముప్పులతో సహా ఉమ్మడి ఆసక్తి ఉన్న ప్రపంచ సమస్యలపై ఇద్దరు నేతలు చర్చించారు.కొవిడ్ మహమ్మారి ప్రబలిన సమయంలో భారతదేశానికి మద్ధతు అందించిన కమలాహారిస్ కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు.భారతదేశాన్ని సందర్శించాలని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ను ప్రధాని మోదీ ఆహ్వానించారు.

# అక్టోబర్ 5 వరకు అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు అక్టోబర్ 5 వరకు జరగనున్నాయి. శాసన సభలోని స్పీకర్ చాంబర్‌లో సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, అక్బరుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే నెల 5 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. ఈనెల 25, 26 (శని, ఆదివారాలు), అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 3 (ఆదివారం) తేదీల్లో సభకు సెలవు దినాలుగా ప్రకటించింది. మొత్తంగా ఏడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఇటీవల మరణించిన భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజ బొజ్జి, ములుగు మాజీ ఎమ్మెల్యే అజ్మీరా చందులాల్, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డి, బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే కుంజా భిక్షం, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే ఎం సత్యనారాయణరావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే మాచర్ల జగన్నాథం, రామాయంపేట మాజీ ఎమ్మెల్యే ముత్యం రెడ్డి, సుజాత నగర్ మాజీ ఎమ్మెల్యే బొగ్గారపు సీతారామయ్య, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్యకు మాజీ ఎమ్మెల్యేలకు ఉభయ సభలు సంతాపం తెలిపాయి. సంతాప తీర్మానాల అనంతరం శాసన సభ, మండలి సోమవారానికి వాయిదాపడ్డాయి.

# సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం: సజ్జల



తాడేపల్లి: పరిషత్ ఫలితాలతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. 98 శాతానికిపైగా స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని, భారతదేశ చరిత్రలో ఇదొక రికార్డుగా చెప్పవచ్చని అన్నారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఈ ఫలితానే నిదర్శనమని పేర్కొన్నారు. సీఎం జగన్ పాలను ప్రజలు విశ్వసించబట్టే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. పదవుల్లో అని వర్గాల వారికి సమాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పార్టీతోపాటు నేతలంగా క్రమశిక్షణగా ఉన్నారన్నారు.జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 69.55 శాతం ఓట్లు వచ్చాయని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 64.8 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. టీడీపీ తప్పుడు విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని, చంద్రబాబు కుట్రలను ప్రజలు నమ్మడం లేదని మండిపడ్డారు. కుప్పంలోనే టీడీపీ బోర్లా పడిందని, కుప్పం ఓటర్లు కూడా చంద్రబాబును విశ్వసించడం లేదని దుయ్యబట్టారు. చంద్రబాబు ఎన్ని అడ్డగోలు ప్రయత్నాలు చేసినా ఫలించలేదని, ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికే ఎల్లో మీడియా పరిమితమైందని విమర్శించారు. మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ప్రక్రియ కొనసాగుతోందని, సుధీర్ఘ ఎన్నికల ప్రక్రియ ఈ రోజుతో ముగుస్తుందన్నారు. రేపు జిల్లా పరిషత్ ప్రక్రియ కూడా ముగుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా పార్టీ, ప్రభుత్వం వైపు నుంచి తమ బాధ్యత ఎంతగా పెరిగిందో స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఇంత విజయం సాదించినప్పుడు నాయకత్వం కోసం పోటీ సహజంగా జరిగేదేనని తెలిపారు. తమ పార్టీ బడుగు వర్గాలకు పెద్ద పీట వేస్తోందని, మొత్తంగా పరిశీలిస్తే భేదాభిప్రాయాలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు.

# 'మహిళా సంరక్షణ కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది'

అమరావతి: మహిళా సాధికారత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి సత్ఫలితాలు ఇస్తున్నాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ చెప్పారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దిశ చట్టం ద్వారా మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. దిశ చట్టం అమలుకై కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని తెలిపారు.దిశ పేపర్లను లోకేష్ కాల్చేసిన సమయంలో చాలా బాధగా అనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు మహిళా అధికారి పై బహిరంగంగా దాడి చేసినా చర్యలు లేవని, అయితే మహిళా సంరక్షణ కోసం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్మార్ట్ ఫోన్ల వినియోగ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.వీటిపై త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కళాశాలలు, పాఠశాలలలో అవగాహన కూడా కల్పిస్తామన్నారు. ఆపద సమయంలో దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ.. రాష్ట్రాలు దాటి ఢిల్లీలో దిశ యాప్ ద్వారా జిల్లాకి చెందిన మహిళను సురక్షితంగా కాపాడిన ఘటనను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

# ఉపాధి హామీ పథకం పనుల బిల్లుల చెల్లింపుపై హైకోర్టులో విచారణ

అమరావతి: ఉపాధి హామీ పథకం పనుల బిల్లుల చెల్లింపుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తమకు డబ్బులు చెల్లించలేదని దాఖలైన 500 పిటిషన్లపై కోర్టు విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు వాదనలు న్యాయవాది నర్రా శ్రీనివాస్ వినిపించారు. హైకోర్టులో విచారణకు సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ హాజరైనారు. నరేగా పనులపై విజిలెన్స్ విచారణ జరగడం లేదని కోర్టుకు సీఎస్ చెప్పారు. సీఎస్ ఆదిత్యనాథ్ స్టేట్‌మెంట్ హైకోర్టు రికార్డు చేసింది. ఏపీలో చేపట్టిన నరేగా పనులకు మొత్తం డబ్బులు చెల్లించామని కేంద్రం కోర్టుకు తెలిపింది. విచారణ జరుగుతున్నట్టు తమకు నివేదిక లేదని కేంద్రం పేర్కొంది. ఈ నెల 29కి తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. 29న తుది ఉత్తర్వులు ఉంటాయని జస్టిస్ బట్టు దేవానంద్ స్పష్టం చేసింది.




# ఏపీలో కొత్తగా 1,246 కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై అధికారులు ప్రకటన విడుదల చేసారు. ఏపీలో కొత్తగా 1,246 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో 10 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 20,44,490 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కరోనాతో రాష్ట్రంలో ఇప్పటివరకు 14,118 మరణాలు సంభవించాయి. తాజాగా ఏపీలో 13,535 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా నుంచి 20,16,837 మంది రికవరీ చెందారు.



### దిల్లీ కోర్టులో కాల్పుల కలకలం..

# గ్యాంగ్‌స్టర్ హతం

### పోలీసుల కాల్పుల్లో ఇద్దరు దుండగులు మృతి



దిల్లీ: దేశ రాజధానిలో పట్టపగలే కాల్పుల కలకలం చోటుచేసుకుంది. దిల్లీలోని రోహిణి కోర్టు ఆవరణలో ఓ గ్యాంగ్‌స్టర్ లక్ష్యంగా ప్రత్యర్థి గ్యాంగ్ కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో గ్యాంగ్‌స్టర్ జితేందర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే సమయంలో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు దుండగులు హతమయ్యారు. పట్టపగలే జరిగిన ఈ కాల్పుల ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు సమాచారం.

లాయర్ల వేషంలో వచ్చి..

దిల్లీలో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్‌గా ఉన్న జితేందర్ గోగి ప్రస్తుతం తిహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. ఓ కేసు విచారణలో భాగంగా శుక్రవారం నాడు ఆయనను రోహిణిలోని కోర్టుకు తరలించారు. అదే సమయంలో న్యాయవాదుల వేషధారణలో వచ్చినముగ్గురు ప్రత్యర్థి గ్యాంగ్ సభ్యులు కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ జితేందర్ గోగిపై కాల్పులకు తెగబడ్డారు. ఇద్దరు దుండగులు దాదాపు 35 నుంచి 40 రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. సినీఫక్కీలో జరిగిన ఈ దాడిలో జితేందర్ అక్కడిక్కడే మృత్యువాతపడ్డాడు. అదే సమయంలో అప్రమత్తమైన దిల్లీ స్పెషల్‌సెల్ పోలీసులు.. దుండగులపై ఎదురు కాల్పులు జరిపారు. దీంతో ఇద్దరు దుండగులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, కాల్పులకు పాల్పడిన వారిని టిల్లు తాజ్ పూరియా గ్యాంగ్ సభ్యులుగా అనుమానిస్తున్నామని రోహిణి డీసీపీ ప్రణవ్ తయాల్ పేర్కొన్నారు.గ్యాంగ్‌స్టర్ జితేందర్‌గోగిపై పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ మధ్యే ఓ వ్యాపారవేత్తను రూ.5కోట్లు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆయనపై కేసు నమోదయ్యింది. ఈ కేసులో భాగంగా జితేందర్‌ను దిల్లీ స్పెషల్‌సెల్ పోలీసులు ఇటీవలే అరెస్టు చేశారు. ప్రస్తుతం జితేందర్‌గోగి తిహాడ్ జైల్లో ఉన్నారు. తాజాగా విచారణలో భాగంగా జితేందర్ గోగిని రోహిణి కోర్టుకు తీసుకువచ్చిన సమయంలో ఈ దాడి జరిగింది. అయితే, జైల్లో ఉన్న సమయంలోనే గ్యాంగ్‌స్టర్ జితేందర్ నుంచి 3 సెల్‌ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఆయనపై దిల్లీ పోలీసులు రూ.6లక్షల రివార్డు కూడా ప్రకటించారు.

# సంపాదకీయం

**శనివారం 25 సెప్టెంబరు 2021**

## అంధకారంలో ఆఫ్ఘన్ భవిష్యత్తు

ఆఫ్ఘనిస్తాన్ భవితవ్యం ఆందోళనకరంగా ఉంది. అమెరికా బలగాల ఉపసంహరణ ఈ ప్రాంత అనిశ్చితికి మరింత ఆజ్యం పోసింది. ఆఫ్ఘనిస్తాన్‌కు చైనాతో 90 కిలోమీటర్ల మేర సరిహద్దు వుంది. అందుకే ఆ దేశంలో జరిగే పరిణామాల పట్ల చైనా ఆందోళనతో ఉన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అస్థిరత, హింస చైనా భద్రత, వ్యూహాత్మక ప్రయోజనాలపై నేరుగా ప్రభావం చూపిస్తాయి. 2001లో ఆఫ్ఘనిస్తాన్‌ను అమెరికా ఆక్రమించుకున్నప్పటి నుండి, ఆ దేశం గురించి చైనా పెద్దగా దృష్టి పెట్టలేదు. అప్పుడప్పుడూ ఆఫ్ఘన్ ప్రభుత్వానికి ఆర్థిక సాయం అందించడం, ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడం వంటి వాటికే అది పరిమితమైంది. 2019లో చైనా ఆఫ్ఘన్ వస్తువులకు అయిదవ అతిపెద్ద ఎగుమతి కేంద్రంగా వుంది. తొలి నాలుగు స్థానాల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), పాకిస్తాన్, భారత్, అమెరికా వున్నాయి. ఆఫ్ఘన్ మార్కెట్లకు నాల్గవ అతి పెద్ద దిగుమతి వస్తువుల కేంద్రంగా కూడా వుంది. తొలి మూడు స్థానాల్లో యుఎఇ, పాకిస్తాన్, భారత్ వున్నాయి. అమెరికా బలగాల ఉపసంహరణ, తాలిబన్లకు అకస్మాత్తుగా రాజకీయ అవకాశాలు దక్కిన నేపథ్యంలో, చైనా తన పొరుగు దేశం పట్ల ఆచరణాత్మక వైఖరిని అనుసరిం చింది. తాలిబన్లతో సంబంధాలు నెరపడానికి విముఖత ప్రదర్శించలేదు. చైనాదేశీయ, ప్రాంతీయ ప్రయోజనాలకు భంగం కలిగించని ఏ ప్రభుత్వంతోనైనా సహకరించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు కైవసం చేసుకోవడానికి ముందుగా, గ్రూపు ముఖ్య ప్రతినిధి బృంద నేత ముల్లా అబ్దుల్ ఘని బరాదర్ నేతృత్వంలోని తాలిబన్ అగ్ర నేతలకు చైనా ఆతిథ్యమిచ్చింది. ఆఫ్ఘన్ అంతర్గత వ్యవహారాల్లో చైనా జోక్యం చేసుకోబోదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఇ స్పష్టం చేశారు. ఘర్షణలను విరమించి, ఆఫ్ఘన్ పక్షాల మధ్య చర్చల క్రమాన్ని వేగిరపరచాలని, దేశాన్ని మరో తీవ్రవాద కేంద్రంగా మారకుండా నివారించాలని వాంగ్ వివిధ ఆఫ్ఘన్ వర్గాలకు విజ్ఞప్తి చేశారు. తీవ్రవాద శక్తులతో గల సంబంధాలన్నింటినీ మొత్తంగా విడనాడాలని వాంగ్ తాలిబన్లను కోరారు. ఆఫ్గనిస్తాన్‌కు నాయకత్వం వహించగల బాధ్యతాయుతమైన రాజకీయ విభాగంగా వ్యవహరించాలని సూచించారు. తాము సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తామని చైనాకు తాలిబన్లు హామీ ఇచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌లో చైనా పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పటికే చైనా, ఆఫ్ఘన్ పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టింది. ఆఫ్ఘన్ సెంట్రల్ బ్యాంక్ అయిన ది ఆఫ్ఘన్ బ్యాంక్‌లో దాదాపు 950కోట్ల డాలర్లు విలువచేసే ఆస్తులను అమెరికా స్తంభిపంచేసినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు నగదు తరలింపును అడ్డుకుంది. డబ్బు అందుబాటులోకి రాకుండా ఐఎంఎఫ్ కూడా అడ్డుకుంది. చైనా తమకు ముఖ్య భాగస్వామి మాత్రమే కాదు, తమకు ఉన్న అసాధారణ అవకాశం కూడా అని తాలిబన్లు పేర్కొన్నారు. ఆఫ్ఘన్‌లో పెట్టుబడులు పెట్టడానికి, దేశ పునర్నిర్మాణానికి సిద్ధంగా వున్నానని చైనా స్పష్టమైన హామీ ఇచ్చిందని అన్నారు. అమెరికాతో భాగస్వామ్యం ఎప్పుడూ ఉద్రిక్తంగానే వుంటుందని తాలిబన్లు అర్థం చేసుకున్నారు. చైనా మద్దతు పొందాలంటే తాలిబన్లు దేశ వ్యవహారాలను చక్కదిద్దడంతో బాటు సమర్థవంతమైన, చట్టబద్ధమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించాల్సి వుంది. ఇక, ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలన చైనాకు అటు అవకాశాలతోబాటు చిక్కులను కూడా తెచ్చిపెడుతోంది. అన్నిటికన్నా ఈ ప్రాంత భద్రత చైనాకు ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. షింజియాంగ్ ప్రాంతం సురక్షితంగా ఉండాలని, పాకిస్తాన్‌లో పెట్టిన 6,200 కోట్ల డాలర్లు విలువ చేసే పెట్టుబడులకు తీవ్రవాద దాడుల నుండి రక్షణ ఉండాలని చైనా కోరుకుంటోంది. ఈ ఏడాది జులైలో, ఉత్తర పాకిస్తాన్‌లో దసు జల విద్యుత్ డ్యామ్‌పై పని చేసే తొమ్మిది మంది చైనా ఇంజనీర్లు ప్రయాణించే బస్సును ఉగ్రవాదులు పేల్చివేశారు. అంతకుముందు ఏప్రిల్‌లో, పాకిస్తానీ తాలిబన్లు చైనా రాయబారి వుంటున్న హోటల్‌పై ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. దసు దాడులకు ఆఫ్ఘన్ తాలిబన్లను చైనా నిందించలేదు. ఆఫ్ఘన్ తాలిబన్లకు, పాకిస్తానీ తాలిబన్లకు మధ్య తేడాను చైనా స్పష్టంగా పాటిస్తోంది. పాకిస్తానీ తాలిబన్‌ను తీవ్రవాద సంస్థగాను...ఆఫ్ఘన్ తాలిబన్‌ను కీలకమైన సైనిక, రాజకీయ శక్తిగాను చైనా భావిస్తున్నది. దసు దాడులకు తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి)యే కారణమని చైనా విమర్శించింది. చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) సురక్షితంగా వుండాలని చైనా కోరుకుంటున్నది. భద్రతా పరమైన పరిస్థితులు నెలకొన్నప్పటికీ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ప్రణాళికలో ఆఫ్ఘనిస్తాన్ అత్యంత కీలకమైన రవాణా సంబంధాలను కలిగివున్నందున ఆఫ్ఘనిస్తాన్‌తో తమ ఆర్థిక సంబంధాలను మెరుగుపరచుకోవాలని చైనా ఆశిస్తున్నది. చైనాతో ఆఫ్ఘనిస్తాన్ అనుసంధానానికి సంబంధించి 50లక్షల అమెరికన్ డాలర్ల వ్యయంతో వాఖన్ కారిడార్ ప్రాజెక్టు ఇప్పటికే చేపట్టింది. బిఆర్ఐలో భాగంగా అంతకుముందు నిర్ణయించిన పలు ప్రాజెక్టులు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఉదాహరణకు, చైనా ప్రభుత్వ రంగ సంస్థ ఎంసిసి, ఆఫ్ఘన్ ప్రభుత్వానికి మధ్య రాగి గనుల తవ్వకాల కాంట్రాక్ట్ పలు భద్రతాపరమైన సమస్యల మూలంగా ఆగిపోయింది.న్ని అడ్డంకులు, ఈ ప్రాంతంపై అమెరికా నీడ వున్నప్పటికీ చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్‌ను ఆఫ్ఘనిస్తాన్ వరకు విస్తరించడంపై చైనా ఆసక్తిగా ఉన్నది. తిరిగి పెట్టుబడులు పెట్టడం ఆరంభించడానికి ముందు సురక్షితమైన, భద్రమైన వాణిజ్య వాతావరణం నెలకొనేలా చూడాలని చైనా కోరుకుంటున్నది. 2015 నుండి దాదాపు 97శాతం ఆఫ్ఘన్ వస్తువులు ఎలాంటి సుంకాలు లేకుండా చైనాకు ఎగుమతి అవుతున్నాయి. ద్వంద్వ పన్నుల నివారణ (డిటిఎ) ఒప్పందంపై కొత్త తాలిబాన్ ప్రభుత్వం చైనాతో త్వరలో ఒక ఒప్పందంపై సంతకం చేయవచ్చని భావిస్తున్నారు. 2017 నుంచి స్తబ్దుగా ఉన్న చైనా-ఆఫ్ఘనిస్తాన్ ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల జాయింట్ కమిటీ(జెసిఇటి)ని తిరిగి పట్టాలపైకి ఎక్కించేందుకు ఇది తోడ్పడుతుందని భావిస్తున్నారు. కొన్ని ఆఫ్ఘన్ వస్తువులను చైనాకు ఎలాంటి సుంకాలు లేకుండా ఎగుమతి చేసేందుకు వీలు కల్పించే ఒప్పందాలపై 2014 ఆగస్టులో చైనా, ఆఫ్ఘనిస్తాన్‌లు సంతకాలు చేశాయి. ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వస్తువుల్లో 97 శాతం ఎలాంటి సుంకాలు లేకుండా చైనాకు ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్ఘన్‌లోని కొత్త ప్రభుత్వం, చైనా రెండూ ఇరు దేశాల మధ్య శాంతి, ఈ రెండు దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వాణిజ్య బంధం విరాజిల్లేందుకు అమెరికా అనుమతిస్తుందా అన్నదే ప్రశ్న. మొత్తంమీద, స్వతంత్ర ఆఫ్ఘనిస్తాన్ మరో సిరియాగా ఎక్కడ మారుతుందోనని యావత్ ప్రపంచం ఆందోళన చెందుతోంది. తమ సైనిక సామర్థ్యాన్ని రుజువు చేసుకోవడానికి, తమ వ్యూహాత్మక లక్ష్యాలను సాధించేందుకు సిరియాలో వివిధ జాతుల మధ్య ఎలా తగాదాలు పెట్టిందీ చూశాము.

# విశాఖ కు ఐటీ కల నెరవేరేనా?

విశాఖపట్టణం, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)విశాఖ అంటే దాని పేరుకు ముందు ఎన్నో విశేషణాలు కనిపిస్తాయి. తాజాగా జగన్ సర్కార్ పరిపాలనా రాజధాని అని కూడా తగిలించింది. దీనికి ముందు కల్చరల్ క్యాపిటల్ అన్నారు. ఆర్థిక రాజధాని అని కూడా చెప్పారు. సినీ, పర్యాటక రాజధానిగా కూడా విశాఖను తెగ పొగిడారు. రెండు దశాబ్దాలుగా విశాఖను ఐటీ రాజధాని అంటున్నారు. మరి ఐటీ కళ విశాఖకు ఎంత ఉంది. ఎప్పటికైనా ఆ కల తీరేనా అంటే సమాధానం మాత్రం చెప్పడం కష్టమే. ప్రభుత్వాధినేతలు చాలా సులువుగా ఇలా మాట్లాడేస్తూంటారు. కానీ ఆచరణలో మాత్రం అడుగు ముందుకు పడదు అన్న విమర్శలు ఉన్నాయి. విశాఖలో ఐటీ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని జగన్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది. ప్రభుత్వం విడుదల చేసిన ఐటీ పాలసీలో ఇది కీలకంగానే చూడాలి. దాదాపుగా వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్శిటీ విశాఖకు ఆభరణంగా ఉంది. దానికి ధీటుగా ఐటీ వర్శిటీని తీర్చిద్దుతామని అంటున్నారు. ఒక విధంగా చూస్తే ఇది వినూత్న ఆలోచన. ఐటీ వర్శిటీ వస్తే కనుక ఐటీ పరిశ్రమకు కావల్సిన అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులు లభిస్తాయి. ఇక్కడ ట్రైనింగ్ అయిన విద్యార్థులకు ఆకాశమే హద్దుగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అంతే కాదు భవిష్యత్తు అవసరాలను గమనించి దానికి తగినట్లుగా ఐటీ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు వీలు ఉంటుంది. జగన్ ప్రభుత్వం పాలసీ మాత్రం బాగుందనే ఐటీ నిపుణులు అంటున్నారు. విశాఖకు ఉన్న పొటెన్షియాలిటీని చక్కగానే గమనించారని కూడా అంటున్నారు. ఇప్పటికే విశాఖ నుంచి ఐటీ కంపెనీలతో పాటు, ఐటీ ఆధారిత పరిశ్రమల ద్వారా టర్నోవర్ రెండు వేల కోట్లు దాకా ప్రభుత్వానికి వస్తోంది. ఇక వేలాది మంది ఉద్యోగులు కూడా ఉత్తరాంధ్రా జిల్లాలో ఐటీ కంపెనీల వల్ల ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. దీనికి పునాది వేసింది మాత్రం వైఎస్సార్ అని చెప్పాలి. ఆయన టైమ్ లోనే విశాఖకు విప్రో, టెక్ మహేంద్రా వంటివి వచ్చాయి. ఇక వైసీపీ సర్కార్ ఐటీ పాలసీతో పాటు ప్రోత్సాహకాల వల్ల పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఐటీ పరిశ్రమలు విశాఖ వైపు చూస్తున్నాయని అంటున్నారు. గత టీడీపీ సర్కార్ విశాఖను ఐటీలో మేటిగా చేస్తామని భారీ ప్రకటనలే చేసింది. ఐటీ సిగ్నేచర్ టవర్ అన్నారు. ఐటీ సిటీ అని కూడా చెప్పుకున్నారు. కానీ అయిదేళ్ల పాలనలో ఏమీ చేయలేకపోయారు. ఐటీ రంగం అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటారు అన్న ఆశ అయితే ఉంది. మరి దానికి తగినట్లుగా యాక్షన్ ప్లాన్ ఉంటే విశాఖ ఐటీ రాజధాని కావడం ఖాయమే అంటున్నారు. మిగిలిన రాజధానుల సంగతి ఎలా ఉన్నా విశాఖ తలెత్తుకుని తిరిగే సీన్ ఉంటుంది అంటున్నారు. మరి జగన్ ప్రభుత్వం కనుక దూకుడు పెంచితే విశాఖ విఖ్యాతి పెరగడమే కాదు ప్రభుత్వానికి కూడా మరింత ఆదాయం లభిస్తుంది అని అంటున్నారు.

# నవరత్నాల కోసం అప్పులు

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న వైఎస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కోసం ప్రపంచబ్యాంక్ తలుపులు తడుతోంది. ప్రపంచ బ్యాంక్ అప్పంటే షరతులు ఉంటాయని, ప్రజలపై భారాలు మోపాల్సి ఉంటుందని తెలిసినా రాష్ట్రప్రభుత్వం మాత్రం ప్రపంచ బ్యాంక్ రుణాలు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ ఏడాది ఇప్పటికే వివిధ మార్గాల్లో 50 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు చేసింది. పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సమీకరణ ప్రభుత్వానికి భారంగా మారింది. దీంతో ఆదాయాలను పెంచుకునే మార్గాలను వెతుక్కుంటూనే ప్రధానంగా అప్పులపైనే అధికంగా ఆధారపడింది. ఇసుక, మద్యం ద్వారా కొంత మేరకు ఆదాయాలు వస్తున్నప్పటికీ... ఇప్పటికే ఉన్న ఆర్థిక మాంద్య పరిస్థితులకుతోడు కరోనా సంక్షోభం కారణంగా రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోయింది. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఆదాయాన్ని పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించింది. పరిమితికి మించి అప్పులు చేస్తున్నారంటూ కూడా ప్రభుత్వంపై కేంద్రం ఆంక్షలు విధిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంక్, ఎడిబి, ఎఐఐబి రుణాలపూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులకు ఇన్‌పుట్‌లను, యంత్రాలను అందుబాటులోకి తెస్తానంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా భూసమగ్ర సర్వే చేపడుతోంది. రైతులకు నగదు బదిలీ చేస్తోంది. వ్యవసాయరంగంలో చేస్తున్న ఈ పనులను చూపించి రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం పొందాలని చూస్తోంది. అలాగే విద్యా రంగంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తోంది. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ నుండి రూ. 1875 కోట్ల రూపాయాల రుణాన్ని ఇప్పటికే తీసుకుంది. దీని వల్ల అంగన్ వాడీ సెంటర్లు అస్థిత్వాన్ని కోల్పొతున్నాయి. నిరుద్యోగులకు కొత్తగా టీచర్ పోస్టులు దొరికే పరిస్థితి ఉండదు. స్కూళ్ల విభజన కారణంగా దూరం పెరిగి చాలామంది బలహీనవర్గాలకు చెందిన పిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదముంది. అయినా ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తోంది. కేంద్రం ఒత్తిడితోపాటు ప్రపంచ బ్యాంక్ రుణానికి ఆశపడి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా రంగంలో మార్పులు తేస్తున్నామని చెప్పి విద్యా రంగంలో మరిన్ని రుణాలను ప్రపంచ బ్యాంక్ నుంచి వైఎస్ జగన్ సర్కార్ తీసుకోబోతోంది. వైద్య రంగంలోనూ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేయబోతున్నామని, దాని కోసం రుణాలను ఇవ్వాలని కూడా ప్రపంచ బ్యాంక్‌ను కోరుతోంది. వైద్య రంగంలో ప్రతి గ్రామంలోనూ ఒక క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయలను అంటే ఆపరేషన్ గదులను, వ్యాధి నిర్ధారణ పరీక్షల యంత్రాలను నెలకొల్పబోతున్నారు. ఇటీవల కొత్తగా వైద్య కళాశాలల ఏర్పాటు చేస్తామంటూ చేసిన ప్రకటనను కూడా ఈ నేపథ్యంలోనే చూడాలి. వీటన్నింటికీ ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం అడుగుతున్నారు. సరళీకృత ఆర్థిక విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న కేంద్రంలోని మోడీ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు కావాలంటే ప్రజలపై భారాలు మోపే విధాన నిర్ణయాలు తీసుకోవాల్సిందేనని వత్తిడి తెస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను, చెత్త పన్ను, డ్రైనేజీ పన్నును ప్రవేశపెట్టింది. విద్యుత్ రంగంలోనూ సంస్కరణలు అమలు చేస్తూ వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగిస్తున్నారు. ఇవన్నీ కూడా నయా ఉదార విధానాల్లో భాగమే. కొత్తగా రాష్ట్ర అంశాలకు సంబంధించిన వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ రుణాలను కోరుతోంది. దీని కారణంగా వ్యవసాయ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల అమ్మకాల్లో బహుళజాతి కంపెనీలు గ్రామస్థాయిలోకి వెళ్లే అకాశముంది. సమగ్ర భూ సర్వే పూర్తయితే వ్యవసాయ కార్పొరేటీకరణ ముమ్మరమౌతుంది. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ నిర్దేశించే విధానాలు ప్రజలపై రకరకాల భారాలు మోపడానికి, కార్పొరేట్లకు రాష్ట్రంలోని విలువైన ప్రజల ఉమ్మడి ఆస్తులను, వనరులను కట్టబెట్టడానికి దారితీయడమే కాక బడ్జెట్ లోటు నియంత్రణ పేరుతో ప్రభుత్వ వ్యయం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ ఆంక్షల ప్రభావం జగన్ ప్రభుత్వానికి అత్యంత కీలకంగా పరిణమించిన నవరత్నాల పథకాల కొనసాగింపుని ప్రశ్నార్థకం చేయనుందనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమౌతోంది. దానితోపాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల డిమాండ్లపై వేటుపడే ప్రమాదమూ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సి, సిపిఎస్ రద్దు అమలు సైతం చిక్కుల్లో పడడం ఖాయమని వారంటున్నారు. మొత్తంగా చూసినప్పుడు ప్రపంచ బ్యాంక్ రుణాలు పొందే ప్రయత్నం జగన్ ప్రభుత్వం పాలిట నిప్పుతో తల గోక్కోవడమే అవుతుందా అన్న భావన కలుగుతోంది.

# పవన్ డిప్యూటీ సీఎం

ఏలూరు, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఏపీలో కొత్త రాజకీయ సమీకరణలకు అడుగులు వేగంగా పడుతున్నాయి. బీజేపీ పొత్తులో విసిగి వేసారిన పవన్ కళ్యాణ్ తెంచుకోవడానికి పూర్తిగా డిసైడ్ అయినట్లే అంటున్నారు. ఇపుడే అయితే బాగోదు అనే ఆలోచిస్తున్నారట. పైగా సమయం సందర్భం కూడా కావాలని ఆలోచిస్తున్నారుట. పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించి ఏడేళ్ళు అయింది. ఈ ఏడేళ్లలో ఆయన బీజేపీ, టీడీపీ, వామపక్షాలు, బీఎస్పీలతో పొత్తులు పెట్టుకున్నారు. మళ్లీ 2020లో బీజేపీతో జట్టు కట్టారు. ఇప్పటికిప్పుడే బీజేపీతో పొత్తుని ఇపుడు వద్దు అనుకుంటే రాజకీయంగా తనకు నిలకడలేదని అంటారని పవన్ కళ్యాణ్ జంకుతున్నారుట. అందుకే ఎన్నికలకు ఏడాది ముందు మంచి టైమ్ చూసుకుని తలాఖ్ అనేస్తారు అని చెబుతున్నారు. జనసేన వర్గాల్లోనే ఇప్పుడు ఈ విషయం వైరల్ అవుతోంది. ఈ లోగా కూడా బీజేపీతో చేతులు కలపకుండా ఆ పార్టీతో కలసి ఆందోళనలు చేపట్టకుండా తన పనేంటో తానేంటోగా జనసేన ఉంటుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ లో ఈ మధ్య కొత్త మార్పు కనిపిస్తోంది. అదేంటి అంటే ఆయన కొన్ని ఎంపిక చేసిన జిల్లాలలో పార్టీ కార్యవర్గాలను వరసబెట్టి మరీ నియమిస్తున్నారు. అలాగే నియోజకవర్గాలకు కూడా కమిటీలు వేస్తున్నారు. వారిని అక్కడ పనిచేసుకోమని కూడా చెబుతున్నారు. ఇలా ఏపీలో ముప్పయి నుంచి నలభై నియోజకవర్గాలను జనసేన ఇప్పటికే గుర్తించిందని అంటున్నారు. వీటిలోనే వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుంది అంటున్నారు. అంటే టీడీపీతో పొత్తు కచ్చితంగా ఉంటుందని జనసేన భావిస్తోంది. అందులో భాగంగా ఈ సీట్లు డిమాండ్ చేసి తీసుకోవాలని ముందే స్కెచ్ గీసుకుంటున్నారు అన్న మాట. పవన్ కళ్యాణ్ అభిమానులు, కాపు సామాజిక వర్గ ప్రభావం ఎక్కువగా ఉన్న చోటే జనసేన సీట్లు తీసుకుని పోటీ చేస్తుందని అంటున్నారు. ఈ సీట్లలో ఎక్కువగా ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలే ఉంటాయని అంటున్నారు. మరి పవన్ కళ్యాణ్ టీడీపీతో పొత్తు పెట్టుకుంటే లాభమేంటి అంటే ఆయన పార్టీ కనీసం పాతిక సీట్లు గెలిచినా రాజకీయంగా హవా చలాయించవచ్చు అన్నది ఉద్దేశ్యంగా ఉందిట. రేపటి రోజున టీడీపీ తరపున ముఖ్యమంత్రి అయినా జనసేనకు కూడా పొత్తులో భాగంగా పదవులు ఉంటాయట. అలాగే పవన్ కళ్యాణ్ కి ఉప ముఖ్యమంత్రి పదవి కీలకమైన మంత్రిత్వ శాఖలు లభించవచ్చు అని కూడా అంటున్నారు. ఇక టీడీపీతో 2024లో పొత్తు పెట్టుకుని అయిదేళ్ల పాటు తమ బలాన్ని పెంచుకుంటే ఆ తర్వాత సొంతంగా ఎదిగే ఛాన్స్ ఉంటుందని పవన్ కళ్యాణ్, జనసేన వర్గాలు లెక్కలు వేసుకుంటోన్న పరిస్థితి అయితే ఆ పార్టీలో కనిపిస్తోంది. మొత్తానికి చూస్తే వచ్చే ఎన్నికలలో మాత్రం జనసేన తన ప్రతాపాన్ని చూపిస్తుంది అంటున్నారు. ఏదేమైనా జనసేన వైసీపీని ఓడించడమే లక్ష్యంగా చేసుకుని టీడీపీతో పొత్తుకు ఫిక్స్ అవుతోన్న ముందస్తు వాతావరణమే ఏపీలో ఉంది.

# 30 నెలలు...70 నియోజకవర్గాలు

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఇక ముప్పయి నెలలే సమయం. ఒక రకంగా ఎన్నికలు ముంచుకొస్తున్నట్లే. అందుకే చంద్రబాబు స్పీడ్ పెంచారు. ఎప్పుడైనా అధికార పార్టీకన్నా విపక్షానికే ఎన్నికలు సవాల్ అని చెప్పక తప్పదు. అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శక్తులూ ఒడ్డాల్సి ఉంటుంది. ఆర్థిక వనరులతో పాటు క్యాడర్ లో జోష్ నింపడం, ఓటు బ్యాంకును పెంచుకోవడం విపక్ష నేత ముందున్న కర్తవ్యం. ప్రస్తుతం చంద్రబాబు అదే పనిలో ఉన్నట్లు కనిపిస్తుంది. రాజకీయాల్లో కాలం ఇట్టే గడిచిపోతుంది. రోజులు సెకన్లలా వారికి దొర్లిపోయినట్లు కన్పిస్తాయి. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు కావస్తుంది. అంటే సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ముప్పయి నెలలే అని చెప్పుకోవాలి. ముప్పయి నెలలు అంటే విపక్షాలకు స్వల్ప సమయమే అని చెప్పాలి. అందులోనూ తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల్లో దారుణమైన ఓటమి చవి చూడటంతో ఈ ముప్పయి నెలలు చంద్రబాబు శ్రమించి తీరాల్సిందే. అందుకోసమే చంద్రబాబు వరసగా పార్టీ నేతలతో సమావేశమవుతున్నారు. రోజూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో ఒక కార్యక్రమానికి పార్టీ శ్రేణులకు ఇస్తున్నారు. తాము అప్పజెప్పిన కార్యక్రమం ఎక్కడ ఎలా జరిగింది అన్న దానిని స్వయంగా చంద్రబాబు పరిశీలిస్తున్నారు. నేతలు డల్ గా ఉన్నారని గుర్తించన చోట ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. తన సొంత జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కొనాలంటే ఏం చేయాలన్న దానిపై స్థానిక నేతలతో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కావడం ఇందుకు ఉదాహరణ. మొత్తం 175 నియోజకవర్గాల్లో దాదాపు యాభై నియోజకవర్గాల్లో నేతలు డల్ గా ఉన్నట్లు చంద్రబాబు గుర్తించారు. ఇన్నాళ్లు ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడి తాము బయటకు రావడంలేదని వారు చెబుతున్నా చంద్రబాబు పట్టించుకోలేదు. కానీ ఇకపై అలా ఊరుకునేది లేదని హెచ్చరికలు పంపుతున్నారు. ఇన్ ఛార్జిగా ఉండటం ఇష్టం లేకుంటే ఇప్పుడే చెప్పండి వేరే వారికి బాధ్యతలను అప్పగిస్తానని చంద్రబాబు తెగేసి చెబుతున్నారు. దీంతో నేతలు కూడా తమకు టిక్కెట్ గండం పొంచి ఉందని వీధుల్లోకి వస్తున్నారు. చంద్రబాబుకు ముప్పయి నెలలు సమయం మాత్రమే ఉండటంతో దూకుడు పెంచారు.

# వంగవీటి వర్సెస్ కొడాలి



విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)వాళ్లిద్దరూ మంచి మిత్రులు. రాజకీయాలకు అతీతంగా స్నేహం కొనసాగించారు. ఏ పార్టీలో ఉన్నా వారి మైత్రి కంటిన్యూ అవుతూనే ఉంది. అయితే ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య స్నేహానికి గండి పడినట్లు వార్తలు వస్తున్నాయి. మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా చాలా కాలం నుంచి స్నేహితులు. ఇద్దరూ ఒకే పార్టీలో ఉన్నా, వేర్వేరు పార్టీలో ఉన్నా ఒకరి రాజకీయాల గురించి మరొకరు పట్టించుకోరు. వ్యక్తిగత పరామర్శలు, వ్యాపార సంబంధమైన సంభాషణలే తప్ప మరొకదానికి చోటుండదు. వైసీపీలో ఇద్దరూ ఉన్నంత కాలం రాజకీయాల గురించి మాట్లాడుకునే వారు. ఆ తర్వాత వంగవీటి రాధా వైసీపీని వీడిపోయే సమయంలో ఆపేందుకు కొడాలి నాని చేయని ప్రయత్నం చేయలేదు. అయినా వంగవీటి రాధా తన రాజకీయ ప్రయోజనాల కోసం టీడీపీలోకి వెళ్లారు. వీకెండ్ లో హైదరాబాద్ లో ఇద్దరూ కలుసుకునే ఈ ఇద్దరు గత కొంత కాలంగా దూరంపాటిస్తున్నారని చెబుతున్నారు. ఇద్దరి మధ్య స్నేహం చెడిందని అంటున్నారు. ప్రస్తుతం వంగవీటి రాధా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అక్కడే మకాం వేసి కాపు సామాజికవర్గం నేతలతో చర్చలు జరుపుతున్నారు. కొడాలి నాని ప్రాతినిధ్యం వహిస్తున్న గుడివాడ నియోజకవర్గంలో వంగవీటి రాధా కాపు నేతలతో సమావేశాలు కొడాలికి రుచించడం లేదు. అయితే వంగవీటి రాధా మాత్రం తమ సామాజికవర్గానికి ఇక్కడ అన్యాయం జరుగుతుండటంతో తాను ఇక్కడకు వచ్చానని చెబుతున్నారు. కానీ వంగవీటి రాధాను వచ్చే ఎన్నికల్లో గుడివాడ నుంచి పోటీ చేయించే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారని తెలుస్తోంది. వంగవీటి రాధా అయితే ఇటు కాపు సామాజికవర్గం ఓట్లతో పాటు అటు కమ్మ సామాజికవర్గం ఓట్లు కూడా పడతాయని లెక్కలు వేసుకుంటున్నారు. అందుకే వంగవీటి రాధా గుడివాడలో ఎక్కువగా పర్యటిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఇద్దరు స్నేహితుల మధ్య గ్యాప్ పెరిగిందంటున్నారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య మాటల్లేవని కూడా వారి సన్నిహితులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా వంగవీటి రాధా చేస్తున్న రాజకీయ ప్రయత్నాలు సఫలం కావడం లేదు. మరి ఇప్పుడో?

# జేసీ బ్రదర్స్...దారెటు

అనంతపురం, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఎక్కడైనా నాయకత్వం బలంగా ఉంటే అక్కడ పార్టీ అధినాయకత్వానికి పెద్దగా పని ఉండదు. అక్కడి నాయకత్వమే అన్నీ చూసుకుంటుంది. కానీ తెలుగుదేశం పార్టీలో నాయకత్వం బలంగా ఉన్న చోటనే విభేదాలు ఎక్కువగా కన్పిస్తుండటం విశేషం. కానీ చంద్రబాబు మాత్రం అక్కడ తన మార్క్ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. జేసీ బ్రదర్స్ విషయంలో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఎవరు అవునన్నా కాదన్నా అనంతపురం జిల్లాలో జేసీ బ్రదర్స్ ప్రభావం బాగానే ఉంటుంది. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వారికి వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు ఉంది. అయితే అక్కడి స్థానిక నేతలు జేసీ బ్రదర్స్ ను



వ్యతిరేకిస్తున్నారు. తమ నియోజకవర్గం పరిధిలో జేసీ బ్రదర్స్ వేలు పెడుతున్నారని, కొందరు నేతలను కావాలని పార్టీలో రెచ్చగొడుతున్నారని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే చంద్రబాబు మాత్రం జేసీ బ్రదర్స్ కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటున్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుకు మద్దతు ఇస్తున్నట్లే కన్పిస్తుంది. జేసీ బ్రదర్స్ కు వేరే ఆప్షన్ లేదు. వాళ్లు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగాల్సిన పరిస్థితి. వైసీపీలోకి వాళ్లు వెళ్లే ప్రసక్తి ఉండదు. దీంతోనే చంద్రబాబు జేసీ బ్రదర్స్ ను కార్నర్ చేస్తున్నారని చెబుతున్నారు. అందుకే జిల్లా పదవుల విషయంలో జేసీ బ్రదర్స్ వర్గాన్ని దూరం పెట్టారంటున్నారు. జేసీ బ్రదర్స్ కూడా తగ్గేదేలేదంటున్నారు. తమ వర్గానికి చెందిన వారి చేత ఎదురుదాడి చేయిస్తూనే ఉన్నారు. తమకు పట్టున్న ప్రాంతాల్లో కొందరు కావాలనే నేతలను రెచ్చగొడుతున్నారని జేసీ బ్రదర్స్ ఆరోపిస్తున్నారు. అందుకే జిల్లాలో ఎక్కడా ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవలేదని, తమకు పెత్తనం కావాలనుకుంటున్న నేతల సత్తా ఏంటో తెలుసుకోవాలని జేసీ బ్రదర్స్ పరోక్షంగా చంద్రబాబును హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద జేసీ బ్రదర్స్ ను కట్టడి చేసే వ్యూహాన్ని చంద్రబాబు త్వరలో అమలుపరుస్తారంటున్నారు.

# జగన్ టార్గెట్ హిందూపురం

అనంతపురం, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)హిందూపురం నియోజకవర్గాన్ని ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని జగన్ భావిస్తున్నారు. ఇందుకోసం మూడేళ్ల ముందు నుంచే హిందూపురంను జగన్ టార్గెట్ చేశారు. ఏ పదవులు వచ్చినా జగన్ హిందూపురం నియోజకవర్గాన్ని మాత్రం విస్మరించడం లేదు. హిందూపురం కొన్ని దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది. అక్కడ రెండు దఫాలుగా నందమూరి బాలకృష్ణ గెలుస్తూ వస్తున్నారు. గత ఎన్నికల్లో బాలకృష్ణను ఓడించేందుకు జగన్ అన్ని విధాలుగా ప్రయత్నించారు. ఆయనపై రిటైర్డ్ పోలీస్ అధికారి ఇక్బాల్ అహ్మద్ ను పోటీ చేశారు. హిందూపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత అబ్దుల్ ఘనిని కూడా పార్టీలో చేర్చుకున్నారు. అయినా ఫలితం దక్కలేదు. చివరకు బాలకృష్ణ కే విజయం దక్కింది. హిందూపురంలో వైసీపీలో ఉన్న గ్రూపు విభేదాలే ఓటమికి కారణమని ఆ తర్వాత విశ్లేషణలు వెలువడ్డాయి. ఇక హిందూపురం నియోజకవర్గంలో ఓటమి పాలయిన ఇక్బాల్ కు మరోసారి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆయన వచ్చే ఎన్నికల వరకూ కూడా ఎమ్మెల్సీగా కొనసాగుతారు. ఇక హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ మరో ముఖ్యనేత నవీన్ నిశ్చల్ గత కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినా చివరి నిమిషంలో ఇక్బాల్ కు కేటాయించారు. దీంతో గత కొంత కాలంగా హిందూపురం నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు హెచ్చుమీరిపోయాయి. ఈ రెండు గ్రూపులతో పాటు హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ సయితం మరో గ్రూపును తయారు చేశారు. ఇక్కడ వైసీపీ గ్రూపు విభేదాలతో ఉండటం బాలకృష్ణకు కలసి వచ్చింది. ఇది గమనించిన వైసీపీ అధిష్టానం నవీన్ నిశ్చల్ కు నామినేటెడ్ పదవి ఇచ్చింది.

# బాబు ఫోటోతోనే ఎన్నికలు..

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఎన్నికలంటే సహజంగా అధినేత చరిష్మా మీదే ఆధారపడి గెలుపోటములుంటాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ పార్టీ పెట్టిన నాటి నుంచి ఫొటో ప్రధానంగా మారింది. ఎన్టీఆర్ ఫొటో పెట్టుకుంటూనే గెలుస్తామన్న నమ్మకం ఏర్పడింది. ఇక ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంతటి చరిష్మా సంపాదించారు. ఆయన అమలు చేసిన వివిధ పథకాలు ఆయనకు కీర్తిప్రతిష్టలను తెచ్చిపెట్టాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో వైఎస్ ఫొటో ఓట్లు కురిపించి పెట్టింది.2019 ఎన్నికల్లో జగన్ బొమ్మ పెట్టుకుని అనేక మంది గెలిచారంటారు. జగన్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలతో ఆ ఎన్నికల్లో వైసీపీ అఖండ విజయం సాధించింది. కానీ ఎంపీగా గెలిచిన రఘురామ కృష్ణరాజు పార్టీ అధినాయకత్వంతో తేడా వచ్చి తాను జగన్ ఫొటోతో గెలలేదని చెప్పారు. తాను వ్యక్తిగతంగా తన ఫొటోతోనే గెలిచానని రఘురామ కృష్ణరాజు అన్నారు. అంటే అధికారంలోకి వచ్చాక జగన్ ఫొటోకు రాజుగారు విలువ ఇవ్వలేదు.ఇక తాజాగా తెలుగుదేశం పార్టీ నేతలు కూడా సవాల్ విసురుతున్నారు. తమకు ప్రశాంత్ కిషోర్ వంటి వ్యూహకర్తల అవసరం లేదని వారు చెబుతూనే తాము చంద్రబాబు ఫొటోతోనే వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని సవాల్ విసురుతున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అయితే వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని, చంద్రబాబు ఫొటోతోనే తాము ఎన్నికలకు వెళతామని ఆయన చెప్పడం చూస్తే ఈసారి చంద్రబాబు ఫొటోకు ఉన్న వాల్యూ ఎంత అన్నది చర్చ అయింది.నిజానికి ఎన్నికల్లో అధినేతల చరిష్మా కొంత వరకే పనిచేస్తుంది. వారి పాలన తీరు, సమర్థత వంటివి ప్రజలు పరిగణనలోకి తీసుకుంటారు. అయితే జగన్ మరోసారి ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ ను నియమించుకోవడంతో జగన్ ఫొటోకు వాల్యూ లేకనే ఆయనను తెచ్చుకున్నారన్నారని టీడీపీ నేతలు మాటల దాడికి దిగారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఎవరి ఫొటో వాల్యూ ఎంత? అన్న చర్చ జరుగుతోంది.

# లక్ష్యాలకు దూరంగా సాగు

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)ఈ తడవ ఖరీఫ్‌లో దాదాపు మూడు లక్షల హెక్టార్లు బీడు పడే అవకాశాలున్నాయి. సీజన్ ముగియడానికి ఇంకా పక్షం రోజులు మాత్రమే సమయముంది. సెప్టెంబర్ 15 నాటికి జరిగిన సాగును పరిశీలించిన పిదప ఈ మారు విత్తని విస్తీర్ణం ఎక్కువగానే ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి. నిరుడు సాధారణ సాగు విస్తీర్ణంలో లక్ష హెక్టార్లు (రెండున్నర లక్షల ఎకరాలు) తక్కువ సాగు కాగా ఈసారి అంతకంటే రెండు రెట్ల సాగు యోగ్యమైన భూమి ఖాళీ పడనున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాది నైరుతి పవనాలు అదనుకు వర్షించలేదు. ఖరీఫ్ మొదట్లో, సీజన్ ముగింపు దశలో వర్షాలు కురిశాయి. సేద్యానికి కీలక వేళల్లో వానలు మొరాయించాయి. దాంతో సాగు ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్లు సాగుతోంది. కరోనా ఆర్థిక సంక్షోభానికి, డీజిల్, పెట్రోలు ధరల మోత తోడవడంతో సమస్త వ్యవసాయ ఉత్పాదకాల ధరలూ పెరిగాయి. గత సంవత్సరం పలు పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడం వలన వర్షాలు బాగున్న, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో సైతం రైతులు సాగు పట్ల అనాసక్తి చూపారు.ఈ పర్యవసానాలన్నీ ఖరీఫ్ సాగుపై ప్రభావం చూపించాయి. ప్రభుత్వం ఆర్భాటంగా 38.14 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేయిస్తామని లక్ష్యాలు నిర్ణయించగా, వాస్తవ పరిస్థితులు సాధారణ సాగులో సైతం లోటు ఏర్పడేటట్లున్నాయి. సీజన్ నార్మల్ 37.33 లక్షల హెక్టార్లకు ఇప్పటి వరకు 31.33 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేశారు. 16 శాతం తక్కువ. ఇంకా ఆరు లక్షల హెక్టార్లలో సాగు కావాలి. అందుకు రెండు వారాలే గడువుంది. అక్టోబర్ రెండో వారం వరకు పంటలు వేసినా స్వల్పం. నీటి వసతులున్న చోట్ల వరి నాట్లు మాత్రమే వేస్తారు. ఇతర పంటలకు ఇప్పటికే సమయం మించిపోయింది. అందువల్ల రానున్న రోజుల్లో మహా అయితే ఇంకో మూడు లక్షల హెక్టార్లలో పంటలు వేయొచ్చని, మరో మూడు లక్షల హెక్టార్లు (8 శాతం) ఖాళీయేనని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికి నెలకొన్న పరిస్థితుల మేరకు వరి నార్మల్ సాగవుతుంది. పెరిగినా స్వల్పమే. పప్పుధాన్యాలు 80 వేల హెక్టార్లు, నూనెగింజలు లక్ష హెక్టార్లు, వాణిజ్య పంటల్లో పత్తి లక్ష హెక్టార్లలో తగ్గొచ్చు. చిరుధాన్యాలు, చెరకు, తదితర పంటలూ తగ్గే అవకాశముంది.

# తలనొప్పిగా మారిన పరిషత్ ఎన్నికలు

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు పరిషత్ ఎన్నికలు తలనొప్పిగా మారాయి. ఎంపీపీ పదవి కోసం డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎంపీపీ ఎన్నిక రేపు జరగాల్సి ఉండగా అనేక జిల్లాల్లో అసంతృప్తులు బయటపడుతున్నాయి. తమకు పదవి ఇవ్వాలంటూ కొన్ని చోట్ల ఆందోళనకు దిగాయి. కొందరు రాజీనామాలు చేస్తున్నట్లు హెచ్చరికలు కూడా పంపుతున్నారు. ఎమ్మెల్యేలు మాట తప్పారంటూ శాపనార్థాలు పెడుతున్నారు.కదిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి ఎంపీపీ పదవి ఎంపిక తలనొప్పిగా మారింది. వైసీపీ గుర్తుమీద గెలిచిన రామలక్ష్మమ్మ తన పదవికి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తనకు ఎంపీపీ పదవి ఇస్తామని మోసం చేశారని ఆమె ఆరోపిస్తున్నారు. కదిరి మండలంలో వడ్డెర సామాజికవర్గం ఎక్కువగా ఉన్నా, తనకు ఇవ్వకుండా ఎమ్మెల్యే తన సామాజికవర్గానికి ఎంపీపీ పదవి ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఇక శ్రీకాకుళం జిల్లాలో మంత్రి ధర్మాన కృష్ణదాస్ కు పరిషత్ ఎన్నికల సెగ తగిలింది. పొలాకి ఎంపీపీ పదవి కోసం పార్టీలో రెండు వర్గాల మధ్య పోటీ పెరిగింది. ధర్మాన కృష్ణదాస్ చీడివలస నుంచి గెలిచిన వైసీపీ ఎంపీటీసీ దమయంతిని ఎంపిక చేశారన్న వార్తలతో తనకు పదవి రాలేదని మరో ఎంపీటీసీ శారద ఆందోళనకు దిగారు. ధర్మాన తనకు మాట ఇచ్చి తప్పారని, తనకు న్యాయం చేయాలని ఆమె ఆందోళనకు దిగారు. తమ్మినేని శారద వర్గీయులు ధర్మానకు వ్యతిరేకంగా సుసరాంలో ధర్నాకు దిగారు.కర్నూలు జిల్లా గూడూరులోనూ వైసీపీ ఎంపీటీసీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. కె. నాగులాపురం ఎంపీపీ పదవిని తనకు ఇవ్వకుండా ఎమ్మెల్యే సుధాకర్ ఇతరులకు కట్టబెడుతున్నారని ఎంపీటీసీ రాజమ్మ వర్గీయులు ఆందోళన చేస్తున్నారు. తమకు మాట ఇవ్వడంతో శక్తికి మించి ఖర్చు చేశామని వైసీపీ ఎంపీటీసీ వాపోతున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ లభించేంత వరకూ ఆందోళన విరమించేది లేదని హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద ఎంపీపీ పదవుల ఎంపిక వైసీపీ ఎమ్మెల్యేలకు, తలనొప్పిగా మారింది.

### శ్రీవారిని దర్శించుకున్న ఏపి బిజేపి ఇంచార్జీ సునీల్ దియోధర్

తిరుమల ఏపి బిజెపి ఇంచార్జీ సునీల్ దియోధర్ శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. అనుకోకుండా స్వామి వారిని నిజపాద దర్శనంలో దర్శించుకోవడం సంతోషంగా ఉంది. శ్రీవారి దర్శించుకున్న ప్రతిసారీ దేవుని గురించే మాట్లాడే వాడిని. కాని మొదటిసారి రాజకీయాలు మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు. టిటిడి చట్టంలో అర్హత లేనివారికి పాలకమండలి సభ్యులుగా నియమించారు. తిరుమలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ పునరావాస కేంద్రం మార్చేందుకు ప్రయత్నించారు. టిటిడి పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులలో కొద్ది మందికి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని తెలిసింది. తిరుమల, తిరుపతి దేవస్థానం అంటేనే ప్రపంచంలోనే హిందువుల ఆరాధ్య రాజధాని. ఇక్కడికి వచ్చిన వారు స్వామి వారి ఆశీస్సులతో తిరిగి వేళ్ళతారు. అలాంటి పుణ్యక్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం చట్టంలో ప్రత్యేక ఆహ్వానితులు అనే పదమే లేదు.

# సంతాప సందేశాలతో సరి

విజయవాడ, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సమావేశాల్లో మొదలు కాగానే మాజీ సభ్యుల మృతికి సంతాపం తెలిపారు. 9 మంది మాజీ సభ్యులు ఇటీవల మృతి చెందారు. వారి సేవలను గుర్తు చేశారు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి. సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ తర్వాత సభ సోమవారానికి వాయిదా పడింది.ఇటీవల మరణించిన భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజ బొజ్జి, ములుగు మాజీ ఎమ్మెల్యే అజ్మీరా చందులాల్, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డి, బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే కుంజా భిక్షం, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే ఎం సత్యనారాయణరావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే మాచర్ల జగన్నాథం, రామాయంపేట మాజీ ఎమ్మెల్యే ముత్యం రెడ్డి, సుజాత నగర్ మాజీ ఎమ్మెల్యే బొగ్గారపు సీతారామయ్య, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్యకు శాసనసభ సంతాపం తెలిపింది. సంతాప తీర్మాణాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సభలో ప్రవేశపెట్టారు.కరోనా తీవ్రత తగ్గుముఖం పట్టినప్పటికీ సభ్యులందరూ నిబంధనలు పాటించాలని స్పీకర్ సూచించారు. సభ సజావుగా జరగాలంటే సభ బయట, శాసనసభ పరిసరాల్లో ప్రశాంతత ఉండాలని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాసనసభలో సభ్యులు అడిగిన సమాచారం వెంటనే అందజసే విధంగా చర్యలు తీసుకోవలన్నారు.అసెంబ్లీ వాయిదా తర్వాత శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ సమావేశం మొదలైంది. సభలో చర్చించాల్సిన అంశాల అజెండాపై ఇందులో చర్చిస్తున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శాసనసభా వ్యవహారాల సలహా సంఘం (బీఏసీ) సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ, చీఫ్ విప్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి బీజేపీకి ఆహ్వానం అందలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో వెళ్లిపోయారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలు చర్చించాలి, ఎంత సమయాన్ని కేటాయించాలన్న విషయాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.అయితే బీఏసీ సమావేశానికి తమకు ఆహ్వానం అందలేదని బీజేపీ ఎమ్మెల్యేలు రాజాసింగ్, రఘునందన్ మండిపడ్డారు. గడిచిన సారి ఇలాగే జరిగిందని విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష పార్టీలకు ఆహ్వానం లేకుండా బీఏసీ సమావేశం ఏర్పాటు చేయడం వారికే చెల్లిందని రాజాసింగ్, రఘునందన్ విమర్శించారు.

# మళ్లీ పెరిగిన చికెన్ ధరలు



హైదరాబాద్, సెప్టెంబర్ 24,(న్యూస్ పల్స్)ఇప్పటికే పెరిగిన పెట్రోల్, గ్యాస్ ధరలకు తోడు సామాన్యులకు అందుబాటులో ఉండే చికెన్ ధరలు కూడా తెలంగాణలో అమాంతం పెరిగిపోయాయి. దీంతో మధ్యతరగతి జనాలందరు లబో దిబో మంటున్నారు. హైదరాబాద్‌లో కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.250 దాకా పలుకుతోంది. దీంతో ఏం తినేటట్టు లేదు.. ఏం కొనేటట్టు లేదు అన్నట్టుగా మారిపోయింది తెలంగాణలో పరిస్థితి. బర్డ్‌ఫ్లూ ప్రచారంతో కొంతకాలంగా పడిపోయిన చికెన్ ధరలు మళ్లీ ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో చికెన్ ప్రియులు ఆందోళను చెందుతున్నారు.మూడు నెలలుగా చికెన్ ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. ఇంధన ధరలకు ఏ మాత్రం తక్కువ కాదని నిరూపిస్తున్నాయి. గతంలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.200 ఉంటే ఇప్పుడు రూ. 252 అయింది. బోన్‌లెస్ చికెన్ ధరలలో కూడా ఇదే ధోరణి గమనించవచ్చు. జూబ్లీ హిల్స్, హైటెక్ సిటీ మొదలైన నగరాల్లో ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాద్‌లో చికెన్ ధరలు పెరగడానికి ముఖ్యంగా రెండు కారణాలు చెప్పవచ్చు. అందులో ఒకటి డిమాండ్ పెరగడం రెండోది పెట్రోల్ ధర పెరగడం. కరోనా వల్ల రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి ప్రస్తుతం అందరు చికెన్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. మరొక విషయం ఏంటంటే ఇంధన ధరలు పెరగడంతో ట్రాన్స్‌ఫోర్ట్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ఈ ఎఫెక్ట్ చికెన్ ధరలపై పడుతోంది.ఇదిలా ఉంటే చికెన్ వ్యాపారులు పెరిగిన ధరల గురించి ఈ విధంగా చెబుతున్నారు. బర్డ్ ఫ్లూ ప్రచారంతో తెలంగాణలో కోళ్ల ఉత్పత్తిని చాలామంది ఆపేశారని, అందువల్లే ఇప్పుడు డిమాండ్‌కు తగిన సరఫరా చేయలేకపోతున్నామని పౌల్ట్రీ వ్యాపారులు అంటున్నారు. డిమాండ్ అధికంగా ఉండటంతోనే ధరలు పెరుగుతున్నాయని, ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని చెబుతున్నారు. తాజాగా పెరుగుతున్న ధరతో పరిశ్రమ కొంత కోలుకునే అవకాశముందంటున్నారు. ఇలా అయితే చికెన్ తినడం కష్టమే అని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అసైన్డ్ భూములపై గురి



నల్గొండ,, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)నిరుపేద రైతులు, దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను పరిశ్రమల పేరిట ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాను పరిశ్రమల హబ్?గా మారుస్తామని ప్రకటించిన సర్కారు ఎప్పుడో 50, 60 ఏండ్ల కింద పేదలకు పంపిణీ చేసిన భూములతోపాటు, పట్టాదారు రైతుల నుంచి వేల ఎకరాలు సేకరిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే నల్గొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ దాదాపు 1,528 ఎకరాలు గుర్తించింది. పలుచోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయగా, మిగిలిన ప్రాంతాల్లో భూముల స్వాధీనానికి ఆఫీసర్లు చర్యలు చేపట్టారు. కాగా, నల్గొండ జిల్లాలో హైదరాబాద్–?విజయవాడ నేషనల్? హైవేను ఆనుకొని ఉన్న గ్రామాల్లో చేపట్టిన భూసేకరణకు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో పారిశ్రామిక కారిడార్? ఏర్పాటు పేరుతో నిరుపేద రైతులు, దళితులకు దశాబ్దాల క్రితం పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్, పట్టా భూములపై ప్రభుత్వం కన్నేసింది. ప్రధానంగా హైదరాబాద్–?విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చౌటుప్పల్, చిట్యాల, సూర్యాపేట, చివ్వెంల మండల్లాలో భూములు సేకరించే పనిలో పడింది. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే పలురకాల ఫార్మా కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలు వెదజల్లే హానికారక కెమికల్స్ తో ఇప్పటికే సాగు, తాగునీరు కలుషితమై పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మళ్లీ ఇప్పుడు కొత్తగా కాలుష్య రహిత కంపెనీల పేరుతో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వ్యవసాయ సంబంధిత పరిశ్రమలు, ఫర్నిచర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంతోపాటు, హైదరాబాద్ చర్లపల్లి సమీపంలోని దాదాపు 450 కాలుష్యరహిత కంపెనీలను నల్గొండ జిల్లాకు తరలించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.పరిశ్రమల వల్ల వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం చెప్తోంది. కానీ వాటికి అవసరమయ్యే భూములను పేదల నుంచి లాక్కోవడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని వేల ఎకరాల్లో భూములు ఉండగా, అసైన్డ్ భూములపై ప్రభుత్వం కన్నేయడం విమర్శలకు దారితీస్తోంది. చిట్యాల మండలం వెలిమినేడులో గ్రీన్ ఇండస్ట్రి యల్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం 62 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ సేకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది

. ఈ భూముల మీదనే దాదాపు 150 మంది దళిత, పేద రైతుల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. ఇవిగాక మరొక 161 ఎకరాలు పట్టా భూముల కొనుగోలుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. భూముల సేకరణ నిలుపుదల చేయాలని, పార్కు ఏర్పాటు చేయొద్దని వెలిమినేడు గ్రామ పంచాయతీ తీర్మానం కూడా చేసింది. అదేవిధంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు.నేషనల్ హైవేకు ఇరువైపులా వేల ఎకరాల్లో పెద్దల భూములు ఉండగా, పేద రైతుల భూములను బలవంతంగా లాక్కోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెలిమినేడు రైతులు చెబుతున్నదాని ప్రకారం డేరా బాబాకు చెందిన 57 ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి. రాంకీ సంస్థకు చెందిన సుమారు 200 ఎకరాల భూమి వెలిమినేడు పంచాయతీ పరిధిలోనే ఉంది.

# చిన్న చిన్న వ్యాపారస్తులకు పన్ను మినహాయింపు ఇవ్వాలి

నంద్యాల సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్ ఆళ్లగడ్డ టౌన్ లో చిన్నచిన్న షాపుల ముందు ఉన్నటువంటి నేమ్ బోర్డు మీద అడ్వర్టైజ్మెంట్ టాక్స్ చెల్లించాలంటూ మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ చైర్మన్ , రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కమిషనర్ పుల్లంపేట కిషోర్ కు ఆళ్లగడ్డ జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తులు గత కొన్ని నెలల నుండి కరోనా నేపథ్యంలో వ్యాపారం లేక షాపు బాడుగలు కూడా చెల్లించలేని పరిస్థితిలో అడ్వటైజ్మెంట్ పన్నులు వేయాలను కోవడం ఎంతవరకు కరెక్ట్ అని తెలియజేశారు. ఆళ్లగడ్డ ప్రజలు ఆస్తిపన్ను, నీటి పన్ను, చెత్త పన్నులు చెల్లిస్తున్న అడ్వర్టైజ్మెంట్ పేరుతో పన్నులు విధించాలని అనుకోవడం ఆళ్లగడ్డ ప్రజల మీద ఆర్థిక భారం మోపడం అని తెలియజేశారు. ఆళ్లగడ్డలో అత్యధికంగా అధికార పార్టీకి కార్పొరేటర్లను ఇచ్చిన ఆళ్లగడ్డ ప్రజలతో అధిక

*జనసేన పార్టీ డిమాండ్*

పన్నులు వసూలు చేయడం ప్రజలను నమ్మించి మోసం చేయడం కాదా అని తెలియజేశారు. అడ్వటైజ్మెంట్ పన్నులను చిన్న చిన్న వ్యాపారస్తులకు మినహాయింపు ఇవ్వకపోతే వ్యాపారస్తులతో కలసి మున్సిపల్ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ తరుపున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ట్రూఆఫ్ చార్జీలతో పేద ప్రజల మీద మరింత భారం మోపడం హేమమైన చర్యగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాబుహుసేని, ఆంజనేయులు, నరేంద్ర యాదవ్, బావికాడి గుర్రప్ప,రాజారాం, శీను, మద్దిలేటి యాదవ్, నయమత్ ఖాన్ , తిమ్మరాజు యాదవ్, సుభాష్ పాల్గొన్నారు.

### శ్రీశైలమల్లన్న భక్తుడు గుండెపోటుతో ఆకస్మిక మరణం

శ్రీశైలం 24వ తేదీనశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం లో ఈరోజు మల్లికార్జున స్వామి వారి భక్తులు స్వామి అమ్మవారి దర్శనానికి వచ్చిన భార్య భర్తలు లో భర్తకి గుండెపోటు రావడంతో అతనిని హుటాహుటిన శ్రీశైల దేవస్థానం ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందిస్తుండగా ఆ భక్తుడు అప్పటికే మరణించాడని డాక్టరు చెప్పడం జరిగింది. మృతుడు గద్వాల జిల్లా నాగర్ దొడ్డి పల్లెకు చెందిన గంధం జయన్న భార్య పద్మ భర్త మరణవార్త విని బోరున కన్నీరు మున్నీరుగా విలపించింది శ్రీశైల దేవస్థానం ఆసుపత్రిలో శోకసముద్ర రాలు అయినది వీళ్లకు మూడు నెలల చిన్నారి జయశ్రీ పాప ఉంది చిన్నారి పాప ను కళ్యాణ కట్టలో తలనీలాలు ఇచ్చి మొక్కులు తీర్చుకొని గుడికి దర్శనార్థమై వెళుతుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు మృతుని కుటుంబానికి ప్రభుత్వం వారు మూడు నెలల చిన్నారి జయశ్రీ కి సహాయం చేయగలరని ఆమె విన్నవించుకున్న ది.

# ఇక ఏపి లో గ్రామస్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు

అమరావతి సెప్టెంబర్ 24 పారదర్శకత కోసం గ్రామస్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలను ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తెలిపారు. సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందన్నారు. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్వే సెటిల్‌మెంట్, భూమి రికార్డుల శాఖల సమన్వయంతో రీసర్వే ప్రాజెక్టు ఫేజ్?1లోని 51 గ్రామ సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు.1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్?6 ప్రకారం నిర్దేశించిన గ్రామ సచివాలయాలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా సేవలు అందించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని రజత్ భార్గవ అధికారులను కోరారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై సచివాలయ కార్యదర్శులకు అవసరమైన శిక్షణను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేయాలని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ శేషగిరిబాబును ఆదేశించారు. సమావేశంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉదయభాస్కర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ సైట్ లో ఇబ్బందులు

తిరుమల, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)టీటీడీ వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఇవాళ ఉదయం 9 గంటలకు ఆన్ లైన్లో విడుదల కావాల్సిన 300 రూపాయల దర్శన టికెట్లు నిలిచిపోయాయి. దీంతో వేలాది మంది భక్తులు నిరాశకు గురవుతున్నారు.అంతకుముందు ఈ ఉదయం 9 గంటలకు 300 రూపాయల టికెట్లను విడుదల చేస్తామని టీటీడీ ప్రకటించింది. దీంతో వేలాది మంది భక్తులు టీటీడీ వెబ్‌సైట్ ఓపెన్ చేసి టికెట్ల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా టికెట్లను విడుదల చేయలేకపోతున్నామని టీటీడీ అధికారులు ప్రకటించారు. టికెట్ల బుకింగ్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందని వెబ్‌సైట్ లో తెలిపింది టీటీడీ.ఫలితంగా దేవదేవుడు తిరుమల శ్రీనివాసుని అక్టోబర్ నెలలో దర్శించుకోవాలని భావించిన భక్తులకు నిరాశ ఎదురవుతోంది. భక్తులు ఆన్ లైన్ బుకింగ్ సాధ్యం కాకపోవడంతో ఎదురు చూపులు చూస్తున్నారు. అంతకు ముందు టైం స్లాట్ ప్రకారం భక్తులు గోవింద యాప్ లోనే కాక టీటీడీ వెబ్ సైట్ లో కుడా టికెట్లను బుక్ చేసుకోవచ్చని టీటీడీ తెలిపింది. మరోవైపు, రేపటినుంచి రోజుకు 8 వేల చొప్పున సర్వదర్శనం టోకెన్లను టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.మరోవైపు, తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులకు టీటీడీ కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు రెండు డోసుల వ్యాక్సిన్ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్ ఉండాలి లేదా మూడు రోజుల ముందు కరోనా నెగెటివ్ సర్టిఫికెట్ తేవాలని టీటీడీ పేర్కొంది.

# కాక రేపుతున్న పరిషత్ ఎన్నికలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 24, (న్యూస్ పల్స్)శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో క్యాంప్ రాజకీయాలు కాక పుట్టిస్తున్నాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు భగ్గుమన్నాయి. నందిగామ మండలంలో 16 ఎంపీటీసీలను తిలక్ గెలిపించుకున్నారు. టెక్కలి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఆయనే ఉండడంతో.. ఎవరికి ఎంపీపీ పదవి ఇవ్వాలనే దానిపై ఓ నిర్ణయానికి వచ్చారు. ఇదే దువ్వాడ శ్రీనివాస్‌కు నచ్చలేదు. తాను సూచించిన క్యాండెట్‌కే పదవి ఇవ్వాలని హుకుం జారీచేశారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది.దువ్వాడ అల్టిమేటమ్‌తో అలర్టయిన తిలక్.. గెలిచిన ఎంపీటీసీలందర్నీ క్యాంప్‌కి తరలించారు. ఈ పరిణామం దువ్వాడకు మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. పార్టీ విప్ ధిక్కరిస్తే తిలక్‌తో పాటు ఎంపీటీసీలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని రిలీజ్ చేసిన వీడియోలో హెచ్చరించారు.దువ్వాడ వార్నింగ్‌లకు తిలక్ దిగొస్తారా? ఎంపీటీసీలందర్నీ వెంటబెట్టుకుని తీసుకొస్తారా? లేదంటే తన పంతమే తిలక్ నెగ్గించుకుంటారా? ఎంపీపీ ఎన్నిక ముందు ముందు ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని వైసీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.మరోవైపు గుంటూరుజిల్లా పెదకూరుపాడు ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఎంపీపీ పదవికి ఆశావహుల మధ్య పోటాపోటీ నెలకొంది. పెదకూరపాడు మండలంలో మొత్తానికి మొత్తంగా 14ఎంపీటీసీలను వైసీపీ గెల్చుకుంది. దీంతో ఎవరికి వారే మద్దతు కూడగట్టుకునే పనిలో పడ్డారు. అయితే నేతల మధ్య రాజీ కుదరలేదు. దీంతో సమావేశానికి ఎంపీటీసీలంతా డుమ్మా కొట్టారు. దీంతో ఎంపీపీ ఎన్నిక వాయిదా వేశారు అధికారులు.

### జిల్లా ఇన్చార్జి మంత్రి బాలినేని ని పోలేరమ్మ జాతర కు ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆనం

నెల్లూరు నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీనివాసరెడ్డి ని వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి పోలేరమ్మ జాతరకు ప్రత్యేకంగా ఆహ్వానించారు.వెంకటగిరి శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం జాతర మహోత్సవ సందర్భంగా – నిలుపు, నగరోత్సవం మరియు నిష్క్రమణం పురస్కరించుకొని తేదీ 30 న గురువారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్న లక్ష కుంకుమార్చన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనవలసిందిగా..నెల్లూరు జిల్లా ఇంచార్జి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు నగరంలోని స్థానిక మినర్వా గ్రాండ్ హోటల్ లో బస చేస్తున్న మంత్రి బాలినేని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన పోలేరమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని, జాతరకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ విషయాలను చర్చించుకున్నారు.

### హరి కొండరాజు కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం అందించిన కందుకూరు హాస్పిటల్ అధినేత ఎన్ రామస్వామి

నెల్లూరు ఇద్దరు పిల్లల చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ,కావాలి పట్టణానికి చెందిన హరి కొండరాజు కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని , స్థానిక కందుకూరు వైద్యశాల అధినేత ఎన్ రామస్వామి అందజేశారు . ఈ సందర్భంగా హరికొండరాజు మాట్లాడుతూ తనకు ఇద్దరు పిల్లలు మెడిసిన్ చదువుతున్నారని , చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ,ఆ సందర్భంలో కావలి కందుకూరు వైద్యశాల అధినేత ఐ యమ్ ఎ సభ్యులు ఎన్. రామస్వామి తమ పిల్లలకి 50 వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారని ఆయన దాతృత్వాన్ని కొనియాడారు. ఆయన కుటుంబానికి తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటామన్నారు .తమ పిల్లల కోసం లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిందన్నారు. తమ పిల్లలు ఆ సాయంతో చదువుకొని పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. తమకు సాయం అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# సెప్టెంబర్ 27 భారత్ బంద్ కు సంబంధించిన గోడ పత్రిక విడుదల

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబా ఫక్రుద్దీన్



నంద్యాల సెప్టెంబర్ 24, ( విభారె) ) :- మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో శుక్రవారం నాడు సీపీఐ నాయకులు గోడ పత్రికలను విడుదల చేశారు. రైతాంగ వ్యతిరేక కార్మిక నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు డిమాండ్లతో సెప్టెంబర్ 27న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ మండల కార్యదర్శి ఆ సామేలు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి. జి సోమన్న. మహానంది మండల రైతు సంఘం నాయకులు. గురుమూర్తి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం. కార్యదర్శి వెంకటేశ్వర్లు. వారు మాట్లాడుతూ.దేశంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారుల ధారాదత్తం చేస్తున్న ప్రభుత్వం నుండి దేశాన్ని కాపాడుకోవాలని రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని సీ2 ప్లస్ 50 పర్సెంట్ మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలన్నారు.నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆదాయ పన్నేతర కుటుంబాలకు నెలకు 7500 రూపాయల చొప్పున ఆరు నెలలు వరుసగా ఇవ్వాలన్నారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కులాల వారిగా చెల్లింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ మోనిటై జేషన్ పైపులైన్ ఆపాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని పలు డిమాండ్లతో సెప్టెంబర్ 27వ తేదీ అన్ని రైతు. కార్మిక. కర్షక . ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హుసేని. సురేషు.తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ మెంబర్ గా మౌలా సాహెబ్మోలసాబ్

## మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి

కౌతాళం సెప్టెంబర్ 24, ( విభారె) ) : కర్నూలు జిల్లా దూదేకుల సంఘం ఉపాధ్యక్షులు మౌలా సాహెబ్ శుక్రవారం మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ గా ఎన్నికవడం చాలా ఆనందకరమైన విషయం అని వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బడినేహల్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా శేఖర్ కు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అలాగే వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు లక్ష్మి రెడ్డి దూదేకుల సంఘం ఉపాధ్యక్షులు మౌలా సాహెబ్ శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని పదవులకు తేవాలని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు నిర్వహించాలని లక్షి రెడ్డి కోరారు. ఈ ఉన్నత పదవి నాకు ఇచ్చినందుకు మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మండల నాయకులకు వైసిపి నాయకులు నాకేశ్ రెడ్డి,రవీందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశవ్యాప్తంగా జరుగుతున్న స్కీమ్ వర్కర్ల సమ్మె లో భాగంగా కోడుమూరులో సిఐటియు ఎఐటియుసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించడం




కోడుమూరు సెప్టెంబర్ 24, ( విభారె) ) : జరిగింది ఈ ర్యాలీలో అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం స్వచ్ఛభారత్ స్కావెంజర్స్ ఐకేపీ కార్మికులు ఆటో హమాలి కార్మికులు పాల్గొన్నార కోడుమూరు స్థానిక సి ఐ టి యు ఆఫీసు నుండి పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది అనంతరం అంబేద్కర్ విగ్రహం సెంటర్ నందు సిఐటియు మండల కార్యదర్శి వీరన్న అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు గౌరవ అధ్యక్షులు గఫర్ మియా ఏఐటీయూసీ తాలూక కార్యదర్శి బి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు వారు మాట్లాడుతూ స్కీం వర్కర్లు అందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు ఇవ్వాలని అలాగే పి ఎఫ్ ఈ ఎస్ ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాలు ప్రస్తుతం వర్కర్లకు ఇవ్వడం లేదు క రో నా మహమ్మారి సమయంలో సేవలందించిన వర్కర్లను పొగిడిన ప్రధానమంత్రి అదే నోటితో భారత కార్మిక మహాసభల సిఫార్సుల ప్రకారం 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశ అంగన్వాడీ గ్రామపంచాయతీ కార్మికుల తో వెట్టిచాకిరి చేయించుకుని ప్రత్యేక అలవెన్సులు ఇస్తామని ఇవ్వలేదు ఆశ అంగన్వాడీ వర్కర్ లను ఫ్రంట్లైన్ వర్కర్లుగా గుర్తించిన 50 లక్షల ప్రమాద భీమా అమలు చేయలేదు ఆశ వర్కర్లకు ఇచ్చిన అదనపు అలవెన్సు 1000 రూపాయలను 2021 జనవరి తర్వాత ఆపేసింది అంగన్వాడీ ఆశ కార్యకర్త లను ఉద్యోగు లు అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందకుండా చేసింది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021 2022 బడ్జెట్లో వివిధ పథకాలకు నిధుల కేటాయింపులో తీవ్రంగా కోత పెట్టింది దీని ఫలితంగా స్కీం వర్కర్లకు వేతనాలు కూడా సకాలానికి అందని పరిస్థితి ఏర్పడింది నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి అంగన్వాడీలకు ఎసరు పెట్టింది మధ్యాహ్న భోజన పథకంలో కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తుంది మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన 3 వ్యవసాయ చట్టాల వలన ప్రత్యేకించి నిత్యావసర వస్తువుల సరుకుల చట్ట సవరణ వలన ఐసిడిఎస్ మధ్యాహ్న భోజనం పథకాలకు ముప్పు ఏర్పడింది పేదలకు విద్యార్థులకు పోషకాహారం అందకుండా పోతుంది విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన స్కీం వర్కర్లకు కు 50 లక్షల ప్రమాద భీమా కల్పించాలి వర్కర్లు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి జీవో ప్రకారం ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు వేతనం ఇవ్వాలని అని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి ఎన్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి మద్దిలేటి ఆటో యూనియన్ నాయకులు మధు ఉ హమాలి నాయకులు సుంకన్న ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ స్కావెంజర్స్ ఐకెపి స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు

# భారత్ బంద్ ను జయప్రదం చేయండి

## విద్యార్థి సంఘాలు పిలుపు




ఆదోని సెప్టెంబర్ 24, ( విభారె) :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27వ తేదీ జరుగు దేశ వ్యాప్త భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఆదోని విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. విద్యార్థి,యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదోని విద్యార్థి జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు చైర్మన్ నాగరాజు వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు కేంద్రం కరోనను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆర్థిక పరిస్థితి దిగజారి కోట్లమంది ఉపాధి కోల్పోయారని విమర్శించారు పెట్రోల్ డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ దేశ ప్రజలపై ఆర్థిక బారాలు మోపుతోందని విశాఖ ఉక్కు తదితర ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా ఆధాని అంబానీ లకు కట్టబెడుతున్నారని అన్నారు.విభజన హామీలతో ప్రధానంగా కడప ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికి ఒక్క రూపాయి కూడా కేంద్రం ఇవ్వలేదు అన్నారు.రాయలసీమ కీ భున్దేలకండ్ తరహా ప్యాకేజి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పదయాత్రలో నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్ష యాభై వేళా పోస్టులను వెంటనే భర్తీ చెయాలని నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమలో స్థానికంగా ఉంటున్న నిరుద్యోగ యూవతకి 75% ఉద్యోగుల కై విడుదల చేసిన జీఓ ను అమలు చేయాలని రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగలు రాక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆత్మహత్యలు చేసుకున్న నిరుద్యోగ కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని విద్యార్థి జేఏసీ కో కన్వర్ట్ తేజ నాయకులు నాగరాజు వీరేశ్ గణేష్ చిన్న దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోరుముద్ద పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## పి డి ఎస్ యు




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 24, ( విభారె) )పట్టణంలో గోరుముద్ద పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) తాలూకా అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన, గోరుముద్ద పథకం అమలు విషయంపై పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు చెబుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పౌష్టికాహారం కాకుండా నాసిరకం భోజనం పెట్టడం చాలా దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటనలకు మాత్రం విద్యార్థులకు పౌష్టికాహారం ఇస్తానని బూటకపు హామీలు ఇస్తూనేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భోజనం మాత్రం నీళ్ల చారు, నాసిరకం బియ్యం తో అన్నం పెట్టడం దుర్మార్గమని అన్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి విద్యాధికారులు మధ్యాహ్న భోజన పథకాన్ని విచారణ జరపాలని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు నాయుకులు జావీద్, అశోక్, వంశీ, రవి

# ప్రభుత్వ పథకాలలో పనిచేసే వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తుగ్గలి సెప్టెంబర్ 24, ( విభారె) ) : ప్రభుత్వ పథకాలలో పనిచేసే వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయు అనుబంధ స్కీం వర్కర్ల సంఘాలు డిమాండ్ చేశాయి.శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తమ డిమాండ్లను పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు నెలకు రూ. 21 వేలు కనీస వేతనం,పిఎఫ్,ఇఎస్,పెన్షన్ సదుపాయాలు కల్పించాలని,స్కీమ్ లు అన్నింటినీ సంస్థాగతం చేసి స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చెయ్యాలని,కోవిడ్ బారినపడి మరణించిన స్కీం వర్కర్లకు 50 లక్షల రూ.ల బీమా పథకం అమలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్రీమ్ వర్కర్లందరికీ రేషన్కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని,ప్రజా వ్యతిరేక వ్యవసాయ చట్టాలు మరియు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్టు రద్దు చెయ్యాలని,కోవిడ్ డ్యూటీలు చేస్తున్న స్కీమ్ వర్కర్లకు నెలకు 10 వేల రూ.ల అదనపు వేతనం ఇవ్వాలని,పోషన్ ట్రాకర్,పోషన్ వాటికాలను రద్దు చేయాలి.ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలి.నూతన విద్యా విధానం రద్దు చెయ్యాలని,సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చెయ్యాలని,స్థూల జాతీయ ఉత్పత్తిలో 3% ఆరోగ్యానికి,6% విద్యకు ఖర్చు పెట్టాలని ఇందు కోసం అవసరమయ్యే నిధుల సమీకరణకు అత్యంత ధనికులపై అదనపుపన్నులు వెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీరాములు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లామర్ క్వీన్ రంభ న్యూ లుక్ చూశారా?



ఇ.వి.వి. సత్యనారాయణ తెరకెక్కించిన 'ఆ ఒక్కటీ అడక్కు' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది రంభ. అప్పటి వరకు విజయలక్ష్మిగా వున్న ఆమెని ఈ సినిమాతో ఇవివి.. రంభగా పరిచయం చేశారు. తొలి సినిమాలో హాట్ గా నటించి రంభని తలపించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో తొలి చిత్రంతోనే మంచి గుర్తింపుని దక్కించుకుంది. అనతి కాలంలోనే తనదైన గ్లామర్ తో తెలుగు- తమిళ- కన్నడ- మలయాళ- హిందీ- బెంగాలీ- భోజ్ పురీ- ఇంగ్లీష్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది.అప్పట్లో యువ హృదయాల్లో కలల రాణిగా క్రేజ్ ని సొంతం చేసుకుని యువ హృదయాల్ని కొల్లగొట్టింది. ఇక క్రేజీ హీరోయిన్ గా తెలుగులో నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్ నుంచి మెగాస్టార్ చిరంజీవి వరకు .. తమిళంలో వినీత్ నుంచి సూపర్ స్టార్ రజనీకాంత్ వరకు హిందీలో మిధున్ చక్రవర్తి నుంచి గోవిందా.. సల్మాన్ ఖాన్.. వినోద ఖన్నా.. అనిల్ కపూర్.. కన్నడలో జగ్గేష్ నుంచి ఉపేంద్ర .. రవిచంద్రన్ వరకు .. మలయాళంలో వినీత్ నుంచి మమ్ముట్టి వరకు బెంగాలీ భాషలో మిథున్ చక్రవర్తి నుంచి ప్రసేన్ జిత్ వరకు.. భోజ్ పురీలో రవికిషన్.. వరకు ఇలా టాప్ హీరోలతో కలిసి నటించింది.'దొంగ సచ్చినోళ్లు' తరువాత సినిమాలకు గుడ్ బై చెప్పేసి ఇంద్రకుమార్ పద్మనాభంని వివాహం చేసుకుంది. గత కొంత కాలంగా వైవాహిక జీవితాన్ని ఆస్వాధిస్తున్న రంభ తాజాగా సోషల్ మీడియా వేదికగా తన ఫొటోలని షేర్ చేసింది. ఏజ్ పెరగడంతో కొంత వన్నె తగ్గిన రభ తాజాగా షేర్ చేసిన ఫొటోల్లో చిరునవ్వులు చిందిస్తూ కనిపించడం విశేషం. ప్రస్తుతం రంభ దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారని కథనాలొచ్చాయి. టాలీవుడ్ అగ్ర కథానాయికలందరి సరసన నటించిన రంభకు ఈ పరిశ్రమతో గొప్ప అవినాభావ సంబంధం ఉంది. అందువల్ల కంబ్యాక్ ఎలా ఉంటుందో వేచి చూడాలి

# ఒకప్పటి క్రేజీ స్టార్ ఈ హీరోయిన్ గుర్తుందా..



ప్రముఖ నటి.. ఒకప్పటి హీరోయిన్ భాను ప్రియ చెల్లెలు గుర్తుందా?.. శాంతి ప్రియ మళ్లీ వచ్చేస్తోంది. 1987లో వచ్చిన తమిళ చిత్రం 'ఎంగ ఓరు పట్టుకారన్' సినిమాతో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన శాంతిప్రియ అక్క భానుప్రియ తరహాలోనే అందం.. అభినయంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. తనదైన మార్కు గ్లామర్ ని ప్రదర్శించిన గ్లామర్ హీరోయిన్ గా మంచి గుర్తింపుని దక్కించుకుంది.ఆ తరువాత మహర్షి రాఘవ హీరోగా నటించిన 'వంశీ మహర్షి' మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. దీనికి నటుడు తనికెళ్ల భరణి దర్శకుడు వంశీతో కలిపి రచనా సహకారం అందించారు. అప్పట్లో ప్రేమకథా చిత్రాల్లో ఈ మూవీ సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. ఆడియో పరంగా ఈ మూవీ సాంగ్స్ ఇప్పటికీ ఎవర్గ్రీనే. ఆ తరువాత ఒకే ఏడాది తమిళంలో ఏడు చిత్రాల్లో నటించిన శాంతిప్రియ ఏడాది తరువాత జగపతిబాబు.. కృష్ణంరాజు నటించిన 'సింహస్వప్నం'తో మళ్లీ తెలుగులో మెరిసింది.యమపాశం.. కర్తకన్నీరు.. జస్టీస్ రుద్రమదేవి వంటి చిత్రాల్లో నటించింది. ఖిలాడీ అక్షయ్ కుమార్ నటించిన 'సౌగంధ్' సినిమాతో బాలీవుడ్ బాట పట్టింది. మేరే సజనా సాథ్ నిభానా.. ఫూల్ ఔర్ అంగార్...మెహెర్బాన్.. ఎక్కేపే ఎక్కా.. వంటి చిత్రాల్లో నటించింది. 1999లో హిందీ.. మరాఠీ చిత్రాల నటుడు సిద్ధార్థ్ రాయ్ ని వివాహం చేసుకుని సినిమాకు గుడ్ బై చెప్పేసింది.కొంత కాలం దూరదర్శన్లో ప్రసారమైన ఆద్యాత్మిక సీరియల్స్ లో నటించిన శాంతి ప్రియ ఆ తరువాత కంప్లీట్గా సినీ రంగాన్ని విడిచిపెట్టేసింది. అయితే మళ్లీ నటనపై గాలి మళ్లడంతో మళ్లీ నటించేందుకు రెడీ అవుతోంది. ఓ వెబ్ సిరీస్ ద్వారా మళ్లీ రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. జీ స్టూడియోస్.. ఓలీ ప్లేయర్ కోసం ఆమె ఓ వెబ్ సిరీస్ లో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ఆమె ముఖ్య పాత్ర పోషించబోతున్నట్టుగా తమిళ వర్గాలు చెబుతున్నాయి.

# 'తలైవి'కి సీక్వెల్ రెడీ అవుతోందట

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'తలైవి' సినిమా ఫస్ట్ కాపీ రెడీ అయ్యాక చాలా కాలంలో పాటు విడుదల ఆపాల్సి వచ్చింది. అందుక్కారణం కరోనా మహమ్మారి. ఇలా ఆగి ఆగి చివరికి ఇటీవలే వినాయక చవితి కానుకగా సినిమాను తమిళం తెలుగు హిందీ భాషల్లో విడుదల చేశారు. కానీ బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రానికి చేదు అనుభవం ఎదురైంది. సినిమా బాగుందని విమర్శకులు ప్రశంసించినా మంచి రివ్యూలు వచ్చినా ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి ఈ సినిమా చూసేందుకు అంతగా ఆసక్తి ప్రదర్శించలేదు. తమిళంలో ఓ మోస్తరుగా ఆడిన 'తలైవి'.. తెలుగు హిందీ భాషల్లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది. ఓటీటీలో డైరెక్ట్ రిలీజ్కు మంచి ఆఫర్లు వచ్చినా టెంప్ట్ అవకుండా ఇన్ని నెలలు ఆగి సినిమాను థియేటర్లలో రిలీజ్ చేసి చేదు అనుభవం ఎదుర్కొన్నాడు విష్ణువర్ధన్ ఇందూరి.కాకపోతే నాన్ థియేట్రికల్ రైట్స్తోనే సినిమాకు లాభాలు వచ్చేయడంతో థియేట్రికల్ రెవెన్యూ విషయంలో బాధ పడాల్సిన అవసరం లేకపోయింది. మొత్తానికి 'తలైవి' సినిమా ఆయనకు మిశ్రమానుభూతులను మిగిల్చింది. ఇంతటితో ఈ సినిమా కథ ముగిసిందని అంతా అనుకున్నారు. కానీ తాజా సమాచారం ఏంటంటే.. 'తలైవి'కి సీక్వెల్ రాబోతోందట. జయలలి నట జీవితంతో పాటు రాజకీయ ప్రయాణంలో తొలిసారి ముఖ్యమంత్రి అయ్యే వరకే ఈ సినిమాలో చూపించడం తెలిసిందే. దీంతో కథ అసంపూర్తిగా ఉందని కన్వీనియెంట్గా బయోపిక్ను ముగించారని.. ముఖ్యమంత్రి అయ్యాక వచ్చిన ఆరోపణలు ఎదుర్కొన్న వివాదాల ప్రస్తావనే లేకుండా పోయిందని.. ఆమె జీవితాన్ని తెరపై ముగించలేదని విమర్శలు వచ్చాయి. ఐతే అన్నీ తెలిసే ఈ కథను ఇలా కన్వీనియెంట్గా ముగించారని అనుకున్నారు. కానీ సీక్వెల్ తీయడం ద్వారా ఈ కథను ముగించడానికి చిత్ర బృందం చూస్తోందట. థియేటర్లలో ఎలాంటి ఫలితం వచ్చినప్పటికీ నిర్మాతకు లాభాలు రావడంతో విజయేంద్ర ప్రసాద్తో సీక్వెల్ కోసం స్క్రిప్ట్ రెడీ చేయిస్తున్నారని.. 'తలైవి' కథ ముగిసిన దగ్గర్నుంచి జయలలిత జీవిత చరమాంకం వరకు ఇందులో చూపించబోతున్నారని అంటున్నారు.




# ఆ ఇద్దరిని ఎంపిక చేయాల్సింది: ఎమ్మెస్కే ప్రసాద్




వచ్చే నెలలో మరో మెగా క్రికెట్ ఈవెంట్కు తెరలేవనుంది. యూఏఈ, ఒమన్ వేదికగా అక్టోబరు 17 నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ సమరం మొదలుకానుంది. ఈ మేజర్ టోర్నీ కోసం ఇప్పటికే ప్రధాన దేశాలన్నీ జట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సైతం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే, ఈ ఎంపికపై ఇప్పటికీ కొంతమంది మాజీ సెలక్టర్లు పెదవి విరుస్తున్నారు. యువ ఆటగాడు శ్రేయస్ అయ్యర్కు అవకాశం ఇవ్వకపోవడంపై మాజీ సెలక్టర్ సబా కరీం అభ్యంతరం వ్యక్తం చేయగా.. సెలక్షన్ కమిటీ మాజీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ సైతం అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్, ఆల్రౌండర్ కృనాల్ పాండ్యాకు చోటు ఇవ్వాల్సిందని అభిప్రాయపడ్డాడు. స్పోర్ట్స్తక్తో అతడు మాట్లాడుతూ.. "ఐసీసీ టోర్నమెంట్లలో శిఖర్ ధావన్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. అతడి సేవలు జట్టుకు అవసరం. అలాగే కృనాల్ పాండ్యా కూడా.. గత రెండు, మూడేళ్లుగా టీ20 ఫార్మాట్లో రాణిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టులోని కీలక ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. టీ20 జట్టును ఎంపిక చేసే సమయంలో సెలక్టర్లు ఈ విషయాలు ఆలోచించాల్సి ఉండాల్సింది. వీళ్లిద్దరినీ ఎంపిక చేయాల్సింది" అని పేర్కొన్నాడు. కాగా ఢిల్లీ క్యాపిటల్స్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ధవన్ ప్రస్తుత సీజన్ అత్యధిక పరుగుల జాబితాలో 422 పరుగులతో అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇదిలా ఉండగా.. రాహుల్ చహర్ ఎంపిక నేపథ్యంలో ఎమ్మెస్కే మాట్లాడుతూ.. "టీమిండియా టీ20 బౌలర్లలో యజువేంద్ర చహల్ అత్యుత్తమ ఆటగాడిగా ఉన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**